



# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY









SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 283 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | మంగళవారం 1 జూలై 2025 | పేజీలు : 12 | వెల : 2/-



## కేరళ డీజీపీగా రావాడ చంద్రశేఖర్!

### స్వస్థలం వెస్ట్ గోదావరి వీరవాసరంలో ఆనందోత్సాహాలు

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

కేరళ రాష్ట్ర పోలీస్ బాస్ గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమగోదావరి జిల్లా వీరవాసరం కు చెందిన రావాడ ఆజాద్ చంద్రశేఖర్ నియమితులయ్యారు. కేరళ నూతన డీజీపీ గా చంద్రశేఖర్ ను నియమిస్తున్నట్టు ఆ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన విషయం తెలియడంతో చంద్రశేఖర్ స్వగ్రామం వీరవాసరంలో ఆయన బంధుమిత్రులు ఆనందోత్సాహలు వ్యక్తం చేస్తున్నారు. 1991 లో ఐ.పీ.ఎస్ కు ఎంపికైన చంద్రశేఖర్ కేరళ క్యాడర్ లో ఉద్యోగబాధ్యతలు స్వీకరించారు. కేరళలో పోలీస్ ఉన్నతాధికారిగా పలు కీలక - మిగతా2లో

# మిషన్.. క్వాంటమ్ కంప్యూటింగ్




### ఇది అందిపుచ్చుకోవాల్సిన సాంకేతిక పరిజ్ఞానం

### సీఎం చంద్రబాబు నాయుడు పిలుపు

### ఏపీకి ఎన్నో అడ్వాంటేజీలు ఉన్నాయి

### శ్రీహరికోట రాకెట్ లాంచింగ్ ఇక్కడే ఉంది

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

క్వాంటమ్ కంప్యూటింగ్‌ను మనం అందిపుచ్చుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. క్వాంటమ్ కంప్యూటింగ్‌ను ప్రమోట్ చేయాలనుకున్న సమయంలోనే భారత ప్రభుత్వం క్వాంటమ్ కంప్యూటింగ్ మిషన్‌ను అనౌన్స్ చేసిందని చంద్రబాబు తెలిపారు. క్వాంటమ్ వ్యాలీపై విజయవాడలో జరిగిన వర్క్ షాప్‌లో చంద్రబాబు ప్రసంగించారు. తాను వెంటనే కేంద్ర ప్రభుత్వాన్ని అడిగానని వారు ఓకే చెప్పారన్నారు. ఈ రంగంలో మరింతమంది ముందుకు రావాలని ఎకో సిస్టంను టీసీఎస్, ఐబీఎం, ఎల్ అండ్ టీ ద్వారా చేయగలిగామని.. ఐటీపై ఆలోచన చేస్తే చాలదన్నారు. క్వాంటం కంప్యూటింగ్ రంగం అభివృద్ధి చెందే వాతావరణం ఉండాలన్నారు. ఇంటర్నెట్ వల్ల ప్రపంచం ఓ గ్లోబల్ విలేజ్‌గా మారిందన్నారు. ఐటీ రంగానికి అవసరమైన ఎకో సిస్టమ్ ఏర్పాటు చేయడం వల్లనే ఇప్పుడు హైదరాబాద్ ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీలకు వేదికగా మారిందని గుర్తు చేశారు. ఏపీకి ఎన్నో అడ్వాంటేజీలు ఉన్నాయని.. - మిగతా2లో



## బీజేపీ అధ్యక్షుడుగా మాధవ్

### రాజకీయ, కుల సమీకరణల్లో ఎన్నిక

### బీసీ నేతకు పట్టం కట్టిన అధిష్టానం

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

బీజేపీ అధ్యక్షునిగా పీవీఎన్ మాధవ్ నామినేషన్ దాఖలు చేశారు. మొత్తం ఐదు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. ఆయనే అభ్యర్థి అని... హైకమాండ్ సమాచారం పంపడంతో ఆశావహుల్లో ఎవరూ అసంతృప్తి వ్యక్తం చేయలేదు. అందరూ సైలెంట్ అయిపోయారు. ఏపీ బీజేపీ అధ్యక్ష పదవి కోసం పలువురు పోటీ పడ్డారు. రాయలసీమ నుంచి విష్ణువర్ధన్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డితో పాటు పార్థసారధి, - మిగతా2లో



## దేశంలోనే తొలి ఈ-ట్రాక్టర్ రిజిస్టర్

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

మహారాష్ట్ర లోని ఠాణెలో దేశంలోనే తొలి ఎలక్ట్రిక్ ట్రాక్టర్ను ఆదివారం రిజిస్టర్ చేశారు. దీనిని ఆ రాష్ట్ర రవాణా మంత్రి ప్రతాప్ సర్నాయక్ ప్రారంభించారు. డీజిల్ ట్రాక్టర్లతో పోలిస్తే దీని నిర్వహణ ఖర్చు సున్నా, ఇంధన ఖర్చు 60-70% తగ్గుతుంది. ఎకరం పొలం దున్నడానికి కేవలం రూ.300 ఖర్చవుతుందని తయారీ సంస్థ తెలిపింది. ప్రభుత్వం ఈ ట్రాక్టర్ కొనుగోలుపై రూ.15 లక్షల వరకు రాయితీ ఇస్తోంది

## నందిగం సురేష్‌కు బెయిల్

### ఎట్టకేలకు మాజీ ఎంపీకి ఉపశమనం



వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేశ్‌కు ఎట్టకేలకు బెయిల్ వచ్చింది. గుంటూరు జిల్లా కోర్టు నందిగం కు బెయిల్ మంజూరు చేసింది. టిడిపి కార్యకర్త ఇసుక పల్లి రాజుపై దాడి కేసులో అరెస్ట్ అయిన సురేష్, గుంటూరు జిల్లా జైలులో ఇప్పటి వరకూ రిమాండ్ ఖైదీగా ఉన్నారు. మాజీ ఎంపీ నందిగం సురేశ్, అతని సోదరుడు నందిగం వెంకట్‌తో కలిసి ఇటీవల తన స్వగ్రామం తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెంలో టీడీపీ కార్యకర్తపై తీవ్ర స్థాయిలో దాడికి దిగారు. ఈ దాడిలో ఇసుకపల్లి కృష్ణ అలియాస్ రాజుని తీవ్రంగా గాయపరిచారు. అంతేకాదు, తీవ్రంగా గాయపడ్డ రాజును అంతటితో వదిలేయకుండా ఇంటికి తీసుకువెళ్లి బంధించారు. ఇక, ఇంటి వద్ద సురేశ్ భార్య బేబి, తదితరులు కూడా రాజుని రాళ్లు, కర్రలతో తీవ్రంగా కొట్టారు. దీంతో రాజు భార్య చేసిన ఫిర్యాదు మేరకు నందిగం సురేష్‌ను పోలీసులు అరెస్ట్ చేసి కేసు నమోదు చేశారు. అనంతరం సురేష్‌ను కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించింది. దీంతో ఆయన దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జిల్లా కోర్టు ఇవాళ బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులిచ్చింది.

## క్వాంటమ్ టెక్నాలజీతో సాంకేతిక విప్లవం



### కంప్యూటింగ్ వ్యాలీగా అమరావతి

### అయిదేళ్లలో లక్షల ఉద్యోగులు

### మంత్రి నారా లోకేశ్ ఉద్ఘటన

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

సీఎం చంద్రబాబు సాంకేతిక విప్లవం రెండో చాప్టర్ క్యాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ అని, ప్రజారాజధాని అమరావతిని దక్షిణాసియాలోనే మొట్టమొదటి క్యాంటమ్ వ్యాలీగా మారుస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అమరావతి క్వాంటమ్ వ్యాలీ ద్వారా వచ్చే ఐదేళ్లలో లక్ష ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన తెలిపారు. విజయవాడలోని నోవాటెల్ హొటల్ లో నిర్వహించిన అమరావతి క్యాంటమ్ వ్యాలీ వర్క్ షాప్‌లో సీఎం చంద్రబాబుతో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఈ వర్క్ షాప్ నకు హాజరైన శాస్త్రవేత్తలు, పరిశోధకులు, సాంకేతిక నిపుణులు, విద్యారంగ ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు, ఇతర అధికారులకు స్వాగతం తెలిపారు. అమరావతి వర్క్ షాప్-2025కు మిమ్మల్ని స్వాగతించడం గౌరవంగా భావిస్తున్నామన్నారు. ఈ సమావేశం దేశంలో అత్యుత్తమ క్వాంటమ్ మేధావుల సమావేశం మాత్రమే కాదు. దేశంలో ఓ కీలక మలుపు - మిగతా2లో

## పోలవరం - బనకచర్ల కుదరదు



### ప్రస్తుత దశలో అనుమతులు ఇవ్వలేము

### కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ స్పష్టీకరణ

# క్వాంటమ్ టెక్నాలజీతో సాంకేతిక విప్లవం

-మొదటిపేజీ తరువాయి

కానుందిని లోకేష్ అన్నారు. భవిష్యత్‌లో రాబోయే సాంకేతిక విప్లవానికి సీఎం చంద్రబాబు నేతృత్వం వహించేందుకు సిద్ధంగా ఉన్నారనే సంకేతాన్ని ఇస్తోందన్నారు.

అమరావతిని దక్షిణాసియాలోనే మొట్టమొదటి క్వాంటమ్ వ్యాలీగా మార్చాలనేది మా లక్ష్యం అని లోకేష్ తెలిపారు. ఇక్కడ ఆలోచనలు ఆవిష్కరణలుగా, ఆవిష్కరణలు పరిశ్రమలుగా మారేలా ఎకో సిస్టమ్‌ను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఇది ఒకరోజు కార్యక్రమం కాదని.. ఇది దేశవ్యాప్తంగా ప్రారంభమైన ఉద్యమం. ఇందుకు ఆంధ్రప్రదేశ్ కేంద్ర బిందువుగా నిలవబోతోందని లోకేష్ తెలిపారు. క్యూబిట్ ఆర్కిటెక్చర్ నుంచి క్రయో ఎలక్ట్రానిక్స్ వరకు, ఆల్గోరిథం అభివృద్ధి నుంచి అంతర్జాతీయ క్వాంటమ్ ప్రమాణాల వరకు మేం పూర్తిస్థాయిలో క్వాంటమ్ సామర్థ్యాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. దేశంలో అత్యంత అభివృద్ధి చెందిన 156 క్యూబిట్లను కలిగిన ఐబీఎం క్వాంటమ్ సిస్టమ్-2 త్వరలోనే అమరావతిలో అందుబాటులోకి రానుంది ఆయన తెలిపారు.

ఆసియాలో మొట్టమొదటి క్వాంటమ్ ప్రమాణాల టెస్ట్‌బెడ్‌ను ఎన్పీఎల్, ఐఈఈఈ, సీయాక్, ఏడబ్ల్యూఎస్ భాగస్వామ్యంతో ఏర్పాటుచేయడం జరుగుతుందని లోకేష్ అన్నారు. ఐబీఎం, టీసీఎస్, హెచ్ సీఎల్, టెక్ మహీంద్ర వంటి అగ్రగామి సంస్థల సహకారంతో క్వాంటమ్ స్టారప్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేస్తామని.. ఈ కార్యాచరణకు వ్యూహాత్మక దూరదృష్టి ఉందని తెలిపారు. ఇది ప్రధాని మోదీ ప్రకటించిన జాతీయ క్వాంటమ్ మిషన్‌కు అనుసంధానంగా, గ్లోబల్ భాగస్వామ్యాలతో నిర్మించడం జరుగుతుంది లోకేష్ తెలిపారు. సీఎం చంద్రబాబు సాంకేతిక విప్లవం రెండో చాప్టర్ క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ. చంద్రబాబు మొదటి చాప్టర్ ఐటీ అన్నప్పుడు తాను ఏడో తరగతి చదువుతున్నానని లోకేష్ తెలిపారు. దక్షిణాసియా క్వాంటమ్ కేంద్రంగా అమరావతి అభివృద్ధి చెందుతుంది. సాఫ్ట్ వేర్ రంగానికి సిలికాన్ వ్యాలీగా అమరావతి క్వాంటమ్ వ్యాలీ అభివృద్ధి చెందుతుందన్నారు. చంద్రబాబు విజన్ సాధనకు అనుగుణంగా పనిచేస్తూ ప్రపంచపటంలో అమరావతి క్వాంటమ్‌కు చోటు దక్కేలా కృషిచేద్దామని లోకేష్ పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు లాంటి నాయకుడు ఉండటం మన అదృష్టమని.. విజన్ అంటే ఇప్పుడు వెలాసిటీ, ఇన్నోవేషన్. గ్లోబల్ రేస్ లో చేరడం కాదు.. మనమే దారిచూపడం అని లోకేష్ అన్నారు. ఫలితంగా ఏపీ బ్రెయిన్ క్యాపిటల్ గా మారుతుందని తెలిపారు. క్వాంటమ్ సైన్స్ ను ఇంజనీరింగ్ లోనూ భాగం చేస్తున్నామని తెలిపారు. అమరావతిని క్వాంటమ్ టెక్నాలజీలకు కేంద్రంగా మారుస్తామని.. ఇన్నోవేటివ్, స్టార్టప్ లకు ఈ క్వాంటమ్ వ్యాలీ పార్క్ ఓ లాంచ్ ప్యాడ్ అవుతుందన్నారు లోకేష్ తెలిపారు.

# ఆ గ్యాప్ కొనసాగుతూనే వచ్చింది. పార్టీకి ఇలా దూరం చేసింది!



రాజాసింగ్.. నిన్న మొన్నటి వరకూ బీజేపీలో ఓ సంచలనం. తెలంగాణలో బీజేపీ ఎదుగుదల కోసం కృషి చేసిన నాయకుల జాబితాలో రాజాసింగ్ కచ్చితంగా ఉంటారు. అయితే పార్టీకి ఉన్నపళంగా రాజీనామా చేశారు రాజాసింగ్. తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి ఆశించి నామినేషన్ వేయడానికి బీజేపీ కార్యాలయానికి వచ్చిన రాజాసింగ్.. ఆపై కొద్ది సేపటికే పార్టీకి గుడ్ బై అంటూ ప్రకటించారు.

'మీకో దండం.. మీ పార్టీకో దండం' అని రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ' రాంచందర్‌రావుకు పార్టీ పగ్గాలు అప్పగించడంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నా. బీజేపీ అధ్యక్ష పదవికి నామినేషన్ వేయాలనుకున్నా. కానీ, నా మద్దతుదారుల్ని బెదిరించారు. నామినేషన్ వేయడానికి వస్తే.. వేయనివ్వలేదు. వాళ్లు అనుకున్న వాళ్లకే పదవి ఇచ్చారు. అందుకే బీజేపీకి రాజీనామా చేస్తున్నా' అని రాజాసింగ్ ప్రకటించారు. అసలు బీజేపీ అధిష్టానంతో రాజాసింగ్‌కు గ్యాప్ ఎలా ఏర్పడింది.. ఎక్కడ ఏర్పడింది అనే అంశాల్లో కొన్నింటిని పరిశీలిస్తే..

**ఆనాటి గ్యాప్.. కొనసాగుతూనే వచ్చింది..!**

రాజాసింగ్ అంటే బీజేపీ అధిష్టానానికి నమ్మకం. అది ఒకప్పుడు మాట. అది క్రమేపీ దూరం అయ్యింది. మూడేళ్ల క్రితం బీజేపీ అధికార ప్రతినిధి నుపూర్ శర్మ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై ప్రత్యక్షంగా మద్దతు ప్రకటించారు రాజాసింగ్. 2022లో నుపూర్ శర్మ ఇస్లాం మత ప్రవక్తపై చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా తీవ్ర దుమారానికి దారితీశాయి. ఆ వ్యాఖ్యలపై ఆమెను బీజేపీ సస్పెండ్ చేసిన తర్వాత, రాజాసింగ్ ఆమెను సమర్థిస్తూ వీడియో విడుదల చేశారు. ఇది బీజేపీ అధిష్టానం వైఖరిని తప్పుబట్టినట్లయ్యింది. అధిష్టానాన్ని చాలెంజ్ చేసినట్లు ఉండటంతో రాజాసింగ్‌ను వివరణ ఇవ్వాలని కోరింది అధిష్టానం. ఈ క్రమంలోనే రాజాసింగ్ సస్పెన్షన్‌కు గురయ్యారు. 2022 ఆగస్టు 23వ తేదీన రాజాసింగ్‌ను బీజేపీ సస్పెండ్ చేసింది. ఆ తర్వాత 2024 అక్టోబర్ 22వ తేదీన రాజాసింగ్‌పై సస్పెన్షన్ ఎత్తివేయడంతో తిరిగి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం దొరికింది రాజాసింగ్‌కు. అయితే అప్పట్నుంచి అధిష్టానంతో గ్యాప్ మాత్రం కొనసాగుతూనే వచ్చింది. 2024 ఎంపీ ఎన్నికల్లో బీజేపీ నుంచి హైదరాబాద్ ఎంపీగా ఎమ్మెల్యే రాజాసింగ్‌ను పోటీ చేయిస్తే అనూహ్య ఫలితాలు సాధించవచ్చనే చర్చ పార్టీ వర్గాల్లో జోరుగా నడిచింది. అధిష్టానం రాజాసింగ్‌ను హైదరాబాద్ నుంచి పోటీ చేయించాలని చూసింది. ఇక్కడ రాజాసింగ్ మాత్రం ఎంపీగా విముఖత వ్యక్తం చేసిన కారణంగానే ఆయన మళ్లీ ఎమ్మెల్యేగా పోటీ చేశారనేది మరో చర్చ. సస్పెన్షన్ గురైన సందర్భంతో పాటు తరచూ వివాదాలు కూడా రాజాసింగ్-అధిష్టానం మధ్య గ్యాప్‌కు కారణమైంది. ఇటీవల కాలంలో పార్టీ లైన్‌కు భిన్నంగా రాజాసింగ్ వ్యవహరించడంతో ఆయన్ను అధిష్టానం పెద్దగా పట్టించుకోలేదు. ప్రధానంగా తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డిని టార్గెట్ చేస్తూ చేసిన వ్యాఖ్యలతో పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలకు సైతం రాజాసింగ్ మద్దతు పలికారు.

బీఆర్ఎస్-బీజేపీ మధ్య రహస్య ఒప్పందాలు ఉన్నాయన్న కవిత వ్యాఖ్యలను రాజాసింగ్ సమర్థించారు. ఇవన్నీ కూడా అధిష్టానానికి కోపం తెప్పించాయి. రాజాసింగ్ రాజీనామా చేసే క్రమంలో అధిష్టానం పెద్దలు ఎవరూ కూడా ఆయన్ను బుజ్జగించే పని చేయకపోవడమే ఇందుకు ఉదాహరణ. ప్రధానంగా చూసుకుంటే 2022 నుంచే అధిష్టానంతో రాజాసింగ్‌కు సఖ్యత చెడిపోతూ వచ్చిందని, అదే ఇంతవరకూ తెచ్చిందనేది విశ్లేషకుల అభిప్రాయం.

**ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాపై బీజేపీ సీరియస్**

**హైదరాబాద్:** బీజేపీకి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాపై ఆ పార్టీ స్పందించింది. మా పార్టీకి వ్యక్తుల కంటే పార్టీ ముఖ్యం అంటూ ఓ ప్రకటన విడుదల చేసింది. రాజాసింగ్ ఆరోపణల్లో నిజం లేదని.. రాజాసింగ్ క్రమశిక్షణా రాహిత్యం పరాకాష్టకు చేరిందంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. "రాజాసింగ్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలనుకుంటే స్పీకర్‌కు లేఖ ఇవ్వాలి. పార్టీ అధ్యక్షులకు ఇచ్చిన రాజీనామా లేఖను జాతీయ అధ్యక్షుడికి పంపిస్తున్నాం" అని బీజేపీ పేర్కొంది. కాగా, రాజాసింగ్ తీసుకున్న సంచలన నిర్ణయం.. తెలంగాణ బీజేపీలో కల్లోలం రేపుతోంది. బీజేపీకి రాజీనామా చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. రాంచందర్‌రావుకు పార్టీ పగ్గాలు అప్పగించడంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నా.. బీజేపీ అధ్యక్ష పదవికి నామినేషన్ వేయాలనుకున్నా.. కానీ, నా మద్దతుదారుల్ని బెదిరించారు. నామినేషన్ వేయడానికి వస్తే.. వేయనివ్వలేదు. వాళ్లు అనుకున్న వాళ్లకే పదవి ఇచ్చారు. అందుకే బీజేపీకి రాజీనామా చేస్తున్నానని పేర్కొన్నారు.

తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలని ఎంతో పోరాడాం. కానీ, పార్టీ అధికారంలోకి రాకూడదనే ఎక్కువ మంది కోరుకుంటున్నారు. బీజేపీ కోసం సర్వం ధారపోశాను. నేను, నా కుటుంబం టెర్రరిస్టుల టార్గెట్‌లో ఉన్నాం. పార్టీ కోసం ఇంత పని చేసినా ఏం లాభం?. అందుకే పార్టీకి లవ్ లెటర్ ఇచ్చి వెళ్తున్నా. మీకో దండం.. మీ పార్టీకో దండం. లక్షల మంది కార్యకర్తల బాధను ప్రతిబింబించే రాజీనామా ఇది(అంటూ లేఖను చూపించారాయన). బీజేపీకి రాజీనామా చేసినా.. హిందుత్వం కోసం పోరాడుతూనే ఉంటాను అని రాజాసింగ్ ప్రకటించారు.

# ఓఎన్జిసిలో కాంట్రాక్టు డ్రైవర్ల శ్రమ దోపిడీ

- కాంట్రాక్టర్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించకపోతే సమ్మెకు సిద్ధం
- అక్రమంగా విధుల నుంచి తొలగించిన ఉద్యోగులను తక్షణమే చేర్చుకోవాలి
- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి.అరుణ్ డిమాండ్







**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఓఎన్జిసి సంస్థలో కాంట్రాక్టు డ్రైవర్ల శ్రమ దోపిడీ యదేచ్ఛగా జరుగుతుందని సిఐటియు తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యక్షులు టి అరుణ్ అన్నారు. అక్రమంగా విధుల నుంచి తొలగించిన డ్రైవర్లను తక్షణమే తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజమహేంద్రవరం లోని ఓఎన్జిసి కేజీ బేసిన్ మెయిన్ గేట్ ఎదుట కాంట్రాక్ట్ డ్రైవర్స్ ఫెడరేషన్ సిఐటియు ఆధ్వర్యంలో కాంట్రాక్టు కారు డ్రైవర్లు సోమవారం ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో టి అరుణ్ పాల్గొని మాట్లాడుతూ కాంట్రాక్టర్ డ్రైవర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే అవసరమైతే సమ్మెకు సైతం దిగుతారని హెచ్చరించారు. కార్లకు సంబంధించిన కాంట్రాక్టర్ ఓఎన్జిసి నిబంధనలకు లోబడి టెండర్ల ద్వారా కాంట్రాక్ట్ తీసుకున్నారు అని గుర్తు చేశారు. గడిచిన రెండున్నర సంవత్సరాలుగా యదేచిగా అగ్రిమెంట్ ఉల్లంఘనకు పాల్పడ్డారని వివరించారు. కార్మికులకు కనీస వేతనాలు, %శీఅస్త్రష% ఇచ్చే ఫెయిర్ వెజ్ అమలు చేయడం లేదన్నారు. ఈఎస్ఐ ఇన్సూరెన్స్ వంటివి సైతం కల్పించలేదన్నారు. ఓఎన్జిసి లాజిస్టిక్ అధికారుల సైతం గుర్తించిన నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించడం శోచనీయం అన్నారు. కాంట్రాక్టర్ అక్రమాలు ప్రశ్నించిన డ్రైవర్లను అకారణంగా విధుల నుంచి తొలగించారని అన్నారు. తొలగించిన వారిని తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని కార్మిక శాఖ లిఖితపూర్వకంగా తెలియజేసిన ఆదేశాలను బుట్ట దాఖలు చేశారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి పవన్, జిల్లా కార్యదర్శి బి పూర్ణిమ రాజు, నాయకులు ఎస్ ఎస్ మూర్తి, కె ఎస్ వి రామచంద్రరావు, కార్మికులు అప్పారావు, కృష్ణ మోహన్, బాలరాజు, రెహ్మాన్, రాజ్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## కేరళ డీజీపీగా రావాడ చంద్రశేఖర్!

-మొదటిపేజీ తరువాయి

బాధ్యతల్లో సమర్థవంతంగా వ్యవహరించి భారత రాష్ట్రపతి నుంచి ఉత్తమ సేవల అవార్డును అందుకున్నారు. అక్కడ నుంచి డిప్యుటేషన్ పై కేంద్ర సర్వీసుల్లోకి వెళ్ళారు. సెంట్రల్ ఇంటిలిజెన్స్ బ్యూరో స్పెషల్ డైరక్టర్ హోదాలో పనిచేస్తున్న చంద్రశేఖర్ ను ఇటీవలే సెంట్రల్ కేబినెట్ సెక్రటెరియేట్ (స్పెషల్ సెక్యూరిటీ) కార్యదర్శిగా కేంద్రప్రభుత్వం నియమించింది. ఇంకా ఆ బాధ్యతల్లో చేరకనే... కేరళ ప్రభుత్వం చంద్రశేఖర్ కు డీజీపీ గా ప్రకటించింది. కేరళ రాష్ట్ర డీజీపీ ధర్వేష్ సాహెబ్ పదవీవిరమణ చేస్తుండటంతో, ఆ రాష్ట్ర ప్రభుత్వం నూతన డీజీపీ గా చంద్రశేఖర్ ను నియమించింది. కేరళ రాష్ట్రానికి పోలీస్ బాస్ గా మనూరి రావాడ అత్యున్నత పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న తీపి కబురు తెలీయడంతో వీరవాసరంలోని చంద్రశేఖర్ బంధుమిత్రులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయమై చంద్రశేఖర్ కు ఆత్మీయుడైన జీ.వీ.వీ.ప్రసాద్ మాట్లాడుతూ, ఇష్టపడి చదువుకుని కష్టపడే తత్త్వం వున్నా ప్రతీ ఒక్కరూ మహోన్నత వ్యక్తిత్వం గల చంద్రశేఖర్ లా ఉన్నతశిఖరాలను అధిరోహించవచ్చని ఆశాబావాన్ని వ్యక్తంచేశారు.

## పోలవరం - బనకచర్ల కుదరదు

పోలవరం – బనకచర్ల ప్రాజెక్ట్‌కు ప్రస్తుత దశలో పర్యావరణ అనుమతులు ఇవ్వలేమని కేంద్ర పర్యావరణ నిపుణుల మదింపు కమిటీ స్పష్టం చేసింది. ఈ ప్రాజెక్ట్‌పై పలు సందేహాలు ఉన్నాయని వెల్లడించింది. ఈ నేపథ్యంలో బనకచర్ల ప్రాజెక్ట్‌కు ఇప్పుడే అనుమతులు ఇవ్వలేమని తెల్చి చెప్పింది. ఈ నేపథ్యంలో ఈ ప్రాజెక్ట్‌పై ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనను కేంద్ర పర్యావరణ నిపుణుల మదింపు కమిటీ వెనక్కి పంపింది. అంతే కాకుండా మూడు కీలక సూచనలు చేసింది. ప్రాజెక్టు ప్రతిపాదకులు కేంద్ర జల సంఘం సహాయంతో వరద నీటి లభ్యతపై సమగ్ర అధ్యయనం చేయాలి. గోదావరి వాటర్ డిస్ప్యూట్స్ ట్రిబ్యునల్ అవార్డు, 1980కి విరుద్ధంగా ఉందన్న ఆరోపణలను పరిగణనలోకి తీసుకోవాలి. టీ ఓ ఆర్ తయారీకి ముందు రాష్ట్రాల మధ్య జల పంపిణీపై క్లారిటీ కోసం కేంద్ర జల కమిషన్ అనుమతి తీసుకోవాలి.

## మిషన్.. క్వాంటమ్ కంప్యూటింగ్

-మొదటిపేజీ తరువాయి




ఏరోస్పేస్ రంగంలో ప్రైవేట్ పెట్టుబడులకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని తెలిపారు. 1989లో కుప్పం నుంచి పోటీచేస్తూ ఒక పబ్లిక్ మీటింగ్‌లో తాను ఎలక్ట్రానిక్ ఎక్స్చేంజ్ తెస్తానని చెప్పానని.. అయితే ఆ విషయంతో తన ప్రత్యర్థులు తప్పుపట్టారని గుర్తుచేశారు. ప్రభుత్వ సర్వీసులు అన్నిసేవలను ఆగస్టు 15వ తేదీ నాటికి వాట్సాప్ చాట్ బోట్ ద్వారానే నిర్వహిస్తాయని చంద్రబాబు తెలిపారు. జనవరి ఒకటోవ తేదీ నాటికి క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ అమరావతి నుంచి ప్రారంభమవుతుందన్నారు. దీనికోసం ఎకో సిస్టంతో పాటు యూజ్ కేస్‌లు కూడా రావాలని.. టాప్ ఏఐ యూసేజ్‌లో చైనా, యూఎస్, ఇండియా మాత్రమే ముందు ఉన్నాయని గుర్తు చేశారు. టిసీఎస్ మనతో ముందునుంచి ట్రావెల్ చేస్తోందని.. ఇప్పుడు డేటాలింక్‌పై పనిచేస్తుందని చంద్రబాబు తెలిపారు.

బ్రిటిష్ వాళ్లు మన కోహినూరు డైమెండ్‌ను తీసుకుపోయినా.. ఇక్కడ ఇంగ్లీష్ వదిలి వెళ్లారు. మొదటి సారి సీఎం అయినప్పుడు ఐటీ పరిశ్రమల కోసం అమెరికా వెళ్లినప్పుడు పరిశ్రమకు ఏమి అవసరమో గుర్తించి.. దానికి తగ్గట్లుగా అనేక ఇంజనీరింగ్ కాలేజ్‌లు ప్రారంభించి ఐటీ ఎడ్యుకేషన్‌ను పెంచానన్నారు. ఇప్పుడు హైదరాబాద్ ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీలకు వేదికగా మారింది. గతంలో ఎక్కువ ఫోన్ బిల్లు వస్తుందని నేను లోకేష్‌కు అమెరికా కూడా ఫోన్ చేయలేకపోయానని.. ఇతర దేశాల్లో పరిణామాలు చూశాను... సెల్‌ఫోన్ తేవాలని చెప్పాను. అయితే అప్పట్లో పేదరికం గురించి మాట్లాడేవారు...సెల్‌ఫోన్ ఎలా అన్నారు. ఇప్పుడు భర్త లేకుండా భార్య, భార్య లేకుండా భర్త జీవించగలుగుతున్నారు. అయితే వీరిద్దరూ సెల్ లేకుండా ఉండలేకపోతున్నారని చంద్రబాబు చమత్కరించారు.

## పేద ఖైదీలకు సాయం ముందుకు వచ్చిన కేంద్రం ప్రత్యేక పథకం అమలు

సాధారణంగా ఎవరైనా నేరం చేస్తే వాళ్లని పోలీసులు అరెస్టు చేసి జైలుకు తరలిస్తారు. ఆ తర్వాత నిందితులకు కోర్టు బెయిల్ మంజూరు చేస్తూ కొంత మొత్తాన్ని చెల్లించాలని ఆదేశిస్తుంది. ఆ డబ్బులు చెల్లిస్తేనే బెయిల్‌పై బయటకు వచ్చేందుకు అవకాశం ఉంటుంది. అయితే చాలామంది పేద ఖైదీలు డబ్బులు చెల్లించలేకపోతారు. దీంతో వాళ్లు బెయిల్ మంజూరైనప్పటికీ జైల్లోనే ఉండాల్సి వస్తోంది. ఈ క్రమంలోనే పేద ఖైదీలకు మద్దతు పథకం కింద సాయం చేసేందుకు కేంద్రం ముందుకొచ్చింది. అన్ని రాష్ట్రాల హోంశాఖ ముఖ్య కార్యదర్శులకు, జైళ్లశాఖ డీజీలకు ఇటీవల హోంశాఖ లేఖ రాసింది. ఈ స్కీమ్ కింద అర్హులైన వారి జాబితా రూపొందిస్తే వాళ్లు చెల్లించాల్సిన జరిమానాను కేంద్రమే చెల్లిస్తుంది. అలాగే రిమాండ్‌తో పాటు శిక్షపడిన ఖైదీలకు సైతం ఈ స్కీమ్ వర్తిస్తుంది. దీనికి సంబంధించి కేంద్ర హోంశాఖ మార్గదర్శకాలు జారీ చేసింది. రిమాండ్ ఖైదీల జరిమానా మొత్తం రూ.40 వేల లోపు ఉన్నట్లయితే అంత మొత్తం రిలీజ్ చేయాలని ఈ స్కీమ్‌కు సెంట్రల్ నోడల్ ఏజెన్సీ (%జచీూ%)గా ఉన్న జాతీయ నేరాల నమోదు సంస్థని జిల్లా కమిటీ అభ్యర్థిస్తుంది. దీంతో %జచీూ% అంత మొత్తం విడుదల చేస్తుంది. ఒకవేళ జరిమానా రూ.40 వేలకు మించి ఉంటే ఆ విషయాన్ని జిల్లా కమిటీ రాష్ట్ర కమిటీకి తెలియజేస్తుంది. ఈ తర్వాత రాష్ట్ర కమిటీ దీన్ని పరిశీలించి %జచీూ%కు రాస్తుంది. దీంతో ఆ మొత్తాన్ని సీఎన్ఏ విడుదల చేస్తుంది. కేంద్ర హోం శాఖ ఆదేశాల మేరకు ఈ స్కీమ్ కింద అర్హులైన ఖైదీల జాబితాను రాష్ట్రాల్లో సిద్ధం చేస్తున్నారు. అయితే డ్రగ్స్, మనీ ల్యాండరింగ్, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టాల కింద అరెస్టయిన వాళ్లకి ఈ పథకం వర్తించదు.

## బీజేపీ అధ్యక్షుడుగా మాధవ్

-మొదటిపేజీ తరువాయి

సుజనా చౌదరి పేర్లు ఎక్కువగా వినిపించాయి. అందరూ ఎవరి ప్రయత్నాలు వారు చేశారు. అయితే బీజేపీ హైకమాండ్ ఓ నిర్ణయానికి వచ్చిన తర్వాత అందరూ సైలెంట్ అయ్యారు. మాధవ్ ఎన్నికయిన అధికారిక ప్రకటన మంగళవారం విడుదల కానుంది. పొకల వంశీ నాగేంద్ర మాధవ్ కుటుంబం మొదటి నుంచి బీజేపీతో అనుబంధం కలిగి ఉంది. మాధవ్ తన రాజకీయ జీవితాన్ని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)తో ప్రారంభించారు. ఆ తర్వాత అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)లో విశాఖ నగర కార్యదర్శి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, రాష్ట్ర ఉమ్మడి కార్యదర్శిగా పనిచేశారు. స్వదేశీ జాగరణ్ మంచ్‌లో పూర్తి సమయం కార్యకర్తగా భారతదేశం అంతటా పనిచేశారు. 2003-2007 మధ్య భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం)లో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, 2007-2010 మధ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, 2010-2013 మధ్య జాతీయ కార్యదర్శిగా పనిచేశారు. 2009లో విశాఖపట్నం నార్త్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. 2017లో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం పట్టభద్రుల నియోజకవర్గం నుంచి ఆంధ్రప్రదేశ్ శాసనమండలి (ఎమ్మెల్సీ) ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా గెలిచారు. 2023లో అదే నియోజకవర్గం నుంచి రెండవసారి ఎమ్మెల్సీగా పోటీ చేసి ఓడిపోయారు. ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ బలోపేతం కావడానికి మాధవ్ నాయకత్వం కీలకం కానుంది, ముఖ్యంగా ప్రధానమంత్రి మోదీ ఇమేజ్‌ను ఉపయోగించి సభ్యత్వ డ్రైవ్‌ను విజయవంతం చేయడంలో ఆయన పాత్ర ముఖ్యమైనదని భావిస్తున్నారు. బీజేపీ విధానాలను పక్కాగా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో పీవీఎన్ మాధవ్ మంచి ప్రతిభ చూపిస్తారు. మంచి వాగ్ధాటి, విషయ పరిజ్ఞానం ఇంకాచెప్పాలంటే బీజేపీ విధానాలపై స్పష్టమైన అవగాహన ఉన్న నేత మాధవ్.

# విశ్వ వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి

డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

మంగళవారం 1 జులై 2025




www.viswamvoice.com

## "యాక్టివిటీ" ఫీజుల పేరుతో

# ప్రైవేట్ పాఠశాలల దందా

### విద్యాసంస్థల తీరుపై మండల విద్యాశాఖాధికారికి తల్లిదండ్రుల పిర్యాదు

### సమస్యలను పరిష్కరించిన ఎంఈవో సూర్యనారాయణ





**రాయవరం,విశ్వంవాయిస్ న్యూస్,రిపోర్టర్**

విద్యా హక్కు చట్టం 12(1)సి ప్రకారం, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యా సంవత్సర ప్రవేశాల లో తమ పూర్తిస్థాయి సీట్లలో 25% ఆర్థికంగా వెనుకబడిన,బలహీన వర్గాల పిల్లలకు, ప్రభుత్వ నిబంధనల ప్రకారం కేటాయించి వారికి ఉచిత విద్య నందిస్తూ,వారి నుండి ఎటువంటి రుసుము వసూలు చేయకూడదు. కాగా రాయవరం మండలంలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలు, ముఖ్యంగా అధిక ఫీజులు వసూలు చేసే పాఠశాలలు,నిర్వహణ వ్యయాలు పెరిగాయని చెబుతూ, అదనపు ఫీజులను వసూలు చేస్తూ, అధికంగా యాక్టివిటీ ఫీజుల పేరుతో రసీదులు ఇవ్వకుండా ఇష్టారాజ్యంగా వసూలు చేయడంతో పాటు, ఆ ఫీజులు చెల్లిస్తేనే కానీ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఇవ్వమని తల్లిదండ్రులను వేదింపులకు గురి చేస్తున్నారు, మండలంలోని ఒక పేరు మోసిన పాఠశాలలో అయితే యాజమాన్యం మరో అడుగు ముందుకెళ్లి, ఏ విధము చేతనైనా ఉచిత విద్య విధానం రద్దయితే, స్కూల్ కు ఫీజు మొత్తం చెల్లిస్తామని తల్లిదండ్రులతో పత్రాలు వ్రాయించి,సంతకాలు చేయించుకోవడం చర్చనియాంసంగా మారింది. ఈ సంఘటనలతో మండలంలోని కొందరు విద్యార్థుల తల్లిదండ్రులు అయోమయానికి లోనై, మండల విద్యాశాఖ అధికారి వై సూర్యనారాయణ కు సదరు విద్యా సంస్థలపై ఫిర్యాదు చేయగా, ఎంఈవో వారి సమస్యలను విని, ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలతో ఫోన్ ద్వారా మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన ఫీజులు తప్ప అధికంగా వసూలు చేయొద్దని,యాక్టివిటీ ఫీజులు పేరుతో తల్లిదండ్రులకు ఆర్థికంగా ఇబ్బంది కలిగించొద్దని సూచిస్తూ, విద్యాహక్కు చట్టంపై అసహనం కలిగేలా వ్రాయించుకున్న పత్రాలను తల్లిదండ్రులకు తిరిగి ఇచ్చేయాలని హెచ్చరించారు, అనంతరం పిర్యాదు చేసిన వారితో మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాహక్కు చట్టం12(1)సి ప్రకారం రూ.6500 లు ఫీజుగా నిర్ణయించిందని, ఆ ఫీజును తప్పకుండా చెల్లించాలని, కాగా చెల్లించిన రూ.6500 లు తిరిగి జూలై 10న తల్లుల ఖాతాలో జమ అవుతాయని తల్లిదండ్రులకు వివరించారు. ఈ సమాచారంతో ఏకీభవించిన విద్యార్థుల తల్లిదండ్రులు, సమస్యలను గూర్చి తెలిపిన వెంటనే స్పందించి పరిష్కరించిన ఎంఈఓ సూర్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు

# పిజిఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలు సకాలంలో సమస్యలను పరిష్కరించాలి

**కాకినాడకలెక్టరేట్: విశ్వం వాయిస్ న్యూస్** వివిధ సమస్యల పరిష్కార నిమిత్తం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి అర్జీనీ నాణ్యమైన పరిష్కారం అందివ్వాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార (పీజీఆర్ఎస్) కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షాన్ మోహన్, జేసీ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె వెంకటరావు, ట్రైనీ కలెక్టర్ మనీషా, హౌసింగ్ పీడీ ఎన్వి వి సత్యనారాయణ, జిల్లా పరిషత్ సీఈవో వివిఎస్ లక్ష్మణ్ రావు, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీధర్, సిపిఓ త్రినాథ్ రావు, ఇతర అధికారులతో కలిసి హాజరై, జిల్లా చుట్టుప్రక్కల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డులోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలగింపు,



డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుధ్యం వంటి అంశాలకు చెందిన మొత్తం 556 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి మాట్లాడుతూ ప్రజలలో సంతృప్తి స్థాయిని పెంచేలా పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన ప్రతి అర్జీనీ క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారించాలన్నారు. పరిష్కరించిన దరఖాస్తులను జిల్లా అధికారి ఆడిటింగ్ చేయాలని ఆయన సూచించారు. జిల్లా స్థాయి అధికారి ఆడిట్ చేసి తర్వాత వాటిని మరలా రాష్ట్రస్థాయిలో ఆడిట్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్ర స్థాయి ఆడిట్లో గుర్తించిన లోపాలపై సంబంధిత జిల్లా అధికారులకు మెమోలు జారీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఎక్కువ పిర్యాదులు రీ ఓపెన్ అయ్యే శాఖలు అధికారులు దరఖాస్తుల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరు కాలేకపోయిన అర్జీదారులు తమ అర్జీలను %వీవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్జీ దార్లు తమ అర్జీల ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి టోల్ ఫ్రీ నెంబర్ 1100 కి నేరుగా కాల్ చేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చి దిద్దుదాం







**కాకినాడ సిటీ:విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ స్థానిక బాలాజీ చెరువు సెంటర్ కాస్మోపాలిటన్ క్లబ్ నందు రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్, రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఆర్.ఎం.పి సొసైటీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ గ్రామస్థాయిలో వైద్య సేవలు అందిస్తూ ప్రజలతో మమేకమై ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటున్న గ్రామీణ వైద్యులు రాష్ట్రంలో ప్రతి గ్రామంలోనూ ప్రజలకు ఆరోగ్య సమస్యలు, వాటికి తీసుకోవలసిన కనీస జాగ్రత్తలను గూర్చి అవగాహన కలిగేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం చేపట్టే ప్రజారోగ్య కార్యక్రమాల్లో ప్రతి గ్రామీణ వైద్యుడు పాలుపంచుకోవాలని తెలిపారు ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి, జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు గారికి గ్రామీణ వైద్యులకు గుర్తింపు ఇచ్చే దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగిందని దానికి గ్రామీణ వైద్యుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం

జూలై 1వ తేదీ డాక్టర్స్ డేని పురస్కరించుకుని రూరల్ మెడికల్ ప్రాటిషనర్స్కు సి.ఎం.ఇ. వర్క్షాప్ నిర్వహించారు. కార్యక్రమానికి సొసైటీ ప్రదాన కార్యదర్శి గునిపే శోభన్ బాబు స్వాగతం పలికారు. జి.జి.హెచ్. అనస్తీషియ హెచ్.ఒ.డి. డా?ప్రసన్నకుమార్, ఆర్థోపెడిక్స్ నిపుణులు డా? బొండా సూర్యరావు, చెస్ట్ ఫిజిషియన్ డా? ముత్తా వంశీకృష్ణ, దంత వైద్యులు డా?చైతన్య ముఖ్యఅతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈసందర్భంగా డా? ప్రసన్నకుమార్, డా? బొండా సూర్యరావు, డా? ముత్తా వంశీకృష్ణ, డా? చైతన్య, డా? చప్పిడి వెంక టేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి వైద్యుడు డా?బి.సి. రాయ్ ను ఆదర్శంగా తీసుకుని సమాజంలో ఉత్తమ వైద్యులుగా ఎదగాలన్నారు. ప్రస్తుత వర్షాకాలం సీజన్ లో వచ్చే వ్యాధుల పట్ల ప్రజలలో అవగాహన కల్పించేందుకు గ్రామీణ వైద్యులు కృషి చేయాలన్నారు. డాక్టర్ డే సందర్భంగా ప్రముఖ వైద్యులు డా?ప్రసన్నకుమార్, డా? సూర్యరావు, డా? వంశీకృష్ణ, డా? చైతన్య, సీనియర్ ప్రాక్టీషనర్స్ డా? సత్యనారాయణ, డా?చలం, డా. కృష్ణారావు, డా. పోలారావు, డా. ప్రసాద్ లను సాలువా కప్పి, పులమాలలు వేసి జ్ఞాపికను బహుకరించి ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో ట్రెజరర్ దంగేటి వెంకటరమణ,డా. కె. వి. వి. సత్యనారాయణ, డా. సుధాకర్, డా. శ్రీను, దేవానందం, పెద్ద సంఖ్యలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

## నేడే జాతీయ వైద్యుల దినోత్సవం..

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్ :** జులై 1వ తేదీన మన భారతదేశం లో జాతీయ వైద్యుల దినోత్సవం (డాక్టర్స్ డే) మహనీయులు, అపరధన్వంతరి డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ స్మరించుకుంటూ జరుపుకుంటున్నాము అని బళ్ళా శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ డాక్టర్ బీసీ రాయ్ 1882 జూలై1వ తేదీ బీహార్ రాష్ట్రం పాట్నా జిల్లా బంకీంపూర్ లో జన్మించారు. పేదలకు సేవలందించుట వైద్య వృత్తి ద్వారానే అవకాశం ఉన్నదని భావించి కలకత్తాలో ఎమ్బీబీఎస్ పూర్తి చేసి ఇంగ్లండ్ లో ఎమ్డీ, ఎమ్ఆర్సీపి,ఎఫ్ఆర్సీఎస్ డిగ్రీలు పొందారు. నిత్యం పేదలకు వైద్య సేవలందిస్తూ భారతదేశం లో జాదవ్ పూర్ టీబీ హాస్పిటల్, ఆర్జీ ఖార్ మెడికల్ కాలేజీ, కమలానెహ్రూ హాస్పిటల్,విక్టోరియా ఇన్స్టిట్యూట్, చిత్తరంజన్ క్యాన్సర్ హాస్పిటల్ వంటి అనేక సంస్థలు స్థాపించారు. పిల్లల కోసం ప్రత్యేకంగా చిత్తరంజన్ సేవా సదన్ ను మహిళల నర్సింగ్ శిక్షణ కోసం నర్సింగ్ శిక్షణా సంస్థ ను ఏర్పాటు చేసారు. అనంతరం రాజకీయ రంగ ప్రవేశం చేసి కలకత్తా నగరానికి మేయర్ గా సేవలందించారు. పశ్చిమ బెంగాల్ రెండవ ముఖ్యమంత్రి గా పదవిని చేపట్టి ఎన్నో సంస్కరణలు చేసారు. ముఖ్యమంత్రి పదవిలో ఉండగా కూడా పేదలకు వైద్య సేవలందించే వారు. స్వాతంత్రోద్యమం లో మహాత్మాగాంధీకి వైద్య సేవలందించిన వైద్యులు డాక్టర్ బీసీ రాయ్ విద్యా, వైద్య రంగాల్లో డాక్టర్ బీసీ రాయ్ చేసిన సేవలు మరవలేము. భారత ప్రభుత్వం 1961లో డాక్టర్ బీసీ రాయ్ ని భారతరత్న తో గౌరవించింది. 1962 జూలై 1వ తేదీ ఇదేరోజు ఎనబైవ పుట్టినరోజు న ఆయన పరమపదించారు. డాక్టర్ బీసీ రాయ్ జయంతి,వర్ధంతి ఒకే రోజు కావడంతో ఆ మహనీయుని స్మారకార్థం ప్రతీ ఏట జూలై 1వ తేదీన వైద్యుల దినోత్సవం జరుపుకోవాలని భారత ప్రభుత్వం ప్రకటించింది. అలాగే మన దేశంలో వైద్య రంగంలో విశేష సేవలందించిన వైద్య ప్రముఖులకు డాక్టర్ బీసీ రాయ్ అవార్డు ప్రధానం చేస్తున్నారు. దేశ ప్రగతి లో వైద్యుల పాత్రను గుర్తించేందుకు, అవసరమైన సమయంలో నిస్వార్థంగా మనకు సహాయం చేసిన మరియు రోగుల ఆరోగ్యం కోసం అవిశ్రాంతంగా పనిచేసిన వైద్యులందరికీ ఈ డాక్టర్స్ డే సందర్భంగా కృతజ్ఞతలు అలాగే హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ రాష్ట్ర మీడియా కన్వీనర్, ఫెడరేషన్ ఆఫ్ కమ్యూనిటీ పారామెడిక్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, సీపీ అండ్ పీహెచ్పీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు అన్నారు.

## యాచకులకు గొడుగులు వితరణ.

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** పుష్కర్ ఘాటు వద్ద శ్రీఅరుణాచల రమణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో యాచకులకు గొడుగులు వితరణ కార్యక్రమం శ్రీఅరుణాచల రమణ చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు అరుణాచల సంజయ్ ,కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. రానున్న వర్షాకాలంలో యాచకుల ఇబ్బందులు గుర్తించి రాజమండ్రి పుష్కర్ ఘాట్ వద్ద ఉండే యాచకులకు సుమారు 100 గొడుగులు అందించడం జరిగింది. కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు అరుణాచల సంజయ్ కుమార్తెలు యుక్త శ్రీ, దేవ్యంకా,తిరుమల శెట్టి సత్యనారాయణ, నందికోళ్ల శ్రీనివాస్, గోదావరి మా అధ్యక్షులు డి.ఎస్.ఎస్ శ్రీనివాస రావు,డాక్టర్ గిరిజాల సోమరాజు నాయుడు, బొంతు వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ రైతన్నలకు తీపి కబురు అందించిన ఎమ్మెల్యే బత్తుల

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** రాజానగరం నియోజకవర్గంలో 2024 వ సంవత్సరంలో వర్షాలు వరదల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పించడం కోసం పలు మార్లు వ్యవసాయ శాఖ మంతివర్యులు కింజరాపు అచ్చెన్నాయుడుతో ప్రభుత్వం రాజానగరం శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణ చర్చలు జరిపి పట్టు వదలని విక్రమార్కుడిలా రైతులకు న్యాయం చేయడంపై రాజానగరం నియోజకవర్గ రైతులు హారాన్ని వ్యక్తం చేస్తున్నారు. అప్పట్లో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం నేరుగా అకౌంట్ లలో 7 కోట్ల రూపాయలు సోమవారం జమ అయ్యాయని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు.

## జిల్లా ఎస్ పి చే పదవీ విరమణ చేసిన పోలీస్ సిబ్బందికి సత్కారం

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్:** తూర్పుగోదావరి జిల్లా పరిధిలో పదవీ విరమణ చేసిన పోలీసులను జిల్లా ఎస్ పి డి. నరసింహ కిషోర్ సోమవారం ఘనంగా సన్మానించారు. సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పదవి విరమణ చేసిన రంగారావు(ఎస్ ఐ – సి సి ఎస్–1), కే. నాగేశ్వరరావు(ఎస్ ఐ – ఎస్ బి), కె.వి.బి వసంతరావు(ఏ ఆర్ ఎస్ ఐ), వి గురవయ్య(ఏ ఎస్ ఐ – కోరుకొండ), డి. కనక లింగేశ్వరరావు (ఏ హెచ్ ఆర్ సి) లను జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా శాలువ కప్పి ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేసారు. సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ఆయా ఉద్యోగులు పోలీస్ డిపార్ట్మెంట్ కు చేసిన సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. వారి భావి జీవితం నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో తులతూగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, హృదయపూర్వక పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) శ్రీ ఎన్.బీ.ఎం మురళీకృష్ణ , అడిషనల్ ఎస్పీ (లా అండ్ ఆర్డర్) శ్రీ ఏ.వి సుబ్బరాజు , అడిషనల్ ఎస్పీ (క్రైమ్స్) శ్రీ ఎల్. అర్జున్ , అడిషనల్ ఎస్పీ (ఏ.ఆర్) ఎల్. చెంచి రెడ్డి , డి.ఎస్.పి( ఎస్ బి) శ్రీ బి. రామకృష్ణ , ఇన్స్పెక్టర్ (ఎస్.బి) శ్రీ ఏ. శ్రీనివాసరావు , జోనల్ డిఎస్పీలు, ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పేదరికం లేని సమాజం పి 4 సర్వే తోనే సాధ్యం



**కాకినాడ కలెక్టరేట్ :విశ్వం వాయిస్ న్యూస్** పేదరికం లేని సమాజ సాధనకు రాష్ట్ర ప్రభుత్వం సదాశయంతో చేపట్టిన పి4 కార్యక్రమం ద్వారా గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకూ ప్రభుత్వ ఉద్యోగులు మార్గదర్శులుగా బంగారు కుటుంబాలను దత్తత స్వీకరించి ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి కోరా రు. సోమవారం మద్యాహ్నం కలెక్టరేట్ కోర్టు హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులతో ప్రత్యక్షంగాను, మండల, డివిజన్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారాను జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి పి-4 కార్యక్రమం, గృహనిర్మాణ ప్రగతి, జిఎస్టి ఆదాయ సేకరణ అంశాలపై ఆదేశాలు జారీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రయివేట్ రంగాలతో బాటు ప్రజలను భాగస్వాములను చేసి ప్రతి ఇంటికీ అభివృద్ధి %-% ప్రతి జీవితానికి ప్రగతి మౌలిక ఆశయంతో రాష్ట్రంలోని పేదల జీవితాలలో నవ వికాసం తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా పి-4 కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ప్రభుత్వ ఆశయాన్ని, లక్ష్యాన్ని సాకారం చేయడంలో ప్రభుత్వ ఉద్యోగులు ముందుకు వచ్చి మిగిలిన వారందరికీ ఆదర్శంగా నిలవాలని కోరారు. ఇందు కనుగుణంగా జిల్లాలో గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకూ ప్రభుత్వ అధికారులు, సిబ్బంది మార్గదర్శులుగా బంగారు కుటుంబాలకు అండగా నిలవాలని ఆయన కోరారు. గ్రామ స్థాయి ఉద్యోగి ఒక కుటుంబాన్ని, మండల స్థాయి ఉద్యోగి రెండు, డివిజన్ స్థాయి, జిల్లా స్థాయిలో సెంకడ్ ఇన్ ర్యాంకు ఉద్యోగులు మూడు, జిల్లా అధికారులు ఐదు బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. బంగారు కుటుంబాల జీవన స్థాయిని పెంచేందుకు సుమారు 15 ప్రమాణిక అంశాలతో జాబితాను రూపొందిస్తున్నామని, తాము ఎంచుకున్న బంగారు కుటుంబాలను ఉద్యోగ మార్గదర్శులు కలుసుకుని వారి సమస్యలను తెలుసుకోవాలని, వాటి పరిష్కారానికి కృషిచేయాలని ఆయన తెలిపారు. ఈ మేరకు ఉగ్యోగ మార్గదర్శులు, బంగారు కుటుంబాల మాపింగ్ రానున్న వారం, పది రోజుల్లో పూర్తి చేయాలని యండిఓలు, జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో గుర్తించిన లక్షా 2 వేల బంగారు కుటుంబాల జీవితాల్లో కొత్త వెలుగులు నింపడం ద్వారా జిల్లాను పి4 కార్యక్రమ అమలులో ముందు వరసలో నిలపాలని జిల్లా కలెక్టర్ ప్రభుత్వ అధికారులను కోరారు.అనంతరం కలెక్టర్ పేదల గృహనిర్మాణ పురోగతిని సమీక్షిస్తూ, వర్షాకాలం ఉదృతమైయ్యేలోపు రానున్న వారం రోజుల్లో గృహనిర్మాణ కార్యక్రమాలను మరింత ముమ్మరంగా చేపట్టాలని యండిఓలు, మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. ఇసుక, సిమ్మెంట్, ఐరన్ తదితర నిర్మాణ సామాగ్రికి ఎటువంటి కొరత లేదని, వారానికి 270 గృహాల నిర్మాణం పూర్తి చేయడం, వివిధ దశల నిర్మాణంలో ఉన్న 500 గృహాలు తదుపరి స్థాయిలకు అందుకోవడం లక్ష్యంగా అధికారులు పనిచేయాలని ఆయన ఆదేశించారు. జిఎస్టి అంశంపై సమీక్షిస్తూ వివిధ ప్రభుత్వ శాఖల పనులు నిర్వహిస్తున్న బిజినెస్ ఎంటిటీలు గూడ్స్, సర్వీసెస్ జిఎస్టీ సక్రమంగా చెల్లించేలా జిల్లా అధికారులు వాణిజ్య పన్నుల శాఖతో సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైతే పన్ను ఎగవేతదారులకు నోటీసులు జారీ చేసి రివెన్యూ రికరీ చట్టం అమలు చేయాలన్నారు. ప్రభుత్వ శాఖలు సేకరించిన టిడిఎస్ జిఎస్టికి సంబంధించిన రిటర్నులను ఎప్పటికప్పుడు సమగ్రంగా వాణిజ్యపన్నుల శాఖకు పంపాలని తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖలలో 15వేల రూపాయలు దాటిన వేతనంతో పని చేస్తున్న ఉద్యోగులు, అందరూ వృత్తి పన్ను చెల్లింపు దారులుగా తప్పని సరిగా నమోదు చేసి పన్ను వసూలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, కాకినాడ మున్సిపల్ కమీషనర్ భావన, వాణిపన్నుల శాఖ జాయింట్ కమీషనర్ జి.సుమతి, డిఆర్ఓ జె.వెంకటరావు, ట్రైనీ కలెక్టర్ మనీషా, జడ్పి సిఈఓ వివివిఎస్ లక్ష్మణరావు, గృహ నిర్మాణ శాఖ పిడి ఎన్ వి వి సత్యనారాయణ , సిపిఓ పి.త్రినాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, మండల రెవెన్యూ అధికారులు , ఎండిఓలు పాల్గొన్నారు.

## పదవీ విరమణ చేసిన పోలీస్ ఉద్యోగులకు జిల్లా ఎస్పీ అభినందనలు....



**కాకినాడ క్రైమ్ :విశ్వం వాయిస్ న్యూస్** జిల్లా పోలీసు కార్యాలయంలో కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ వారి కుటుంబ సభ్యులు, జిల్లా పోలీస్ అధికారుల సమక్షంలో సత్కరించి, అభినందించారు.జిల్లా ఎస్పీ ప్రభుత్వం నుండి రావాల్సిన ఉద్యోగ విరమణ ప్రయోజనాలను వెంటనే ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. పదవీ విరమణ చేసిన అధికారుల భవిష్యత్తు జీవితం ఆనందోత్సాహాలతో, సుఖసంతోషాలతో, ఐశ్వర్య ఆయురారోగ్యాలతో, కుటుంబ సభ్యులతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, పోలీస్ యూనియన్ సభ్యులు, పదవీ విరమణ చేసిన వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు కృషి.....



**కాకినాడ రూరల్: విశ్వం వాయిస్ న్యూస్** నియోజకవర్గ పరిధిలో అన్ని ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యతనిస్తూ దశలవారీగా అభివృద్ధి చేయనున్నట్లు కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ పేర్కొన్నారు. స్థానిక 50 వ డివిజన్ లలిత నగర్ కాలనీలో కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రగతి పూర్వక రాష్ట్రంగా తీర్చిదిద్దాలనేది కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు గ్రామాలకు ఉపాధి హామీ పథకం, 15వ ఆర్థిక సంఘం, స్టాంప్ డ్యూటీ నిధులు విడుదల అవుతుండడంతో పల్లెల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధికి నిధుల కొరత ఉన్నందున అనుకున్న మేర అభివృద్ధి జరగడంలేదన్నారు. త్వరలోనే లలిత నగర్ కాలనీలో రోడ్లు, డ్రైన్లు, పార్కు అభివృద్ధి చేయనున్నట్లు ఎమ్మెల్యే నానాజీ హామీనిచ్చారు . అనంతరం ఎమ్మెల్యే నానాజీని కాలనీవాసులు ఘనంగా సత్కరించారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కే. శ్రీరామరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తుమ్మల పద్మ, తాటికాయల వీరబాబు, అడబాల సత్యనారాయణ ,మనోజ్ కుమార్, వెంకటరత్నం, మురళీ మనోహర్, టీవీ రమణమూర్తి, సురేష్ బాబు, కృష్ణ చౌదరి, సిహెచ్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోండి......

### నిరుద్యోగులకు పిలుపు నిచ్చిన జిల్లా కలెక్టర్...



**కాకినాడ కలెక్టరేట్:విశ్వం వాయిస్ న్యూస్**కాకినాడ జిల్లా వికాస ఆధ్వర్యంలో జగ్గంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జ్యోతులు నెహ్రూ పర్యవేక్షణలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు వికాస పిడి లచ్చారావ్ తెలియజేశారు. స్థానిక కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ మెగా జాబ్ మేళా ఫ్లకాట్లను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గం లో ఈనెల 5వ తారీఖున గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ మేళాకు సుమారు 33 ప్రముఖ కంపెనీలో 1200ఉద్యోగాలకు నిరుద్యోగ యువతీ యువకులు అందరూ హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు అనంతరం వికాస ప్రాజెక్ట్ డైరెక్టర్ లచ్చారావ్ మాట్లాడుతూ నిరుద్యోగ యువత అంతా ఈ మెగా జాబ్ మేళాకు హాజరై ఉద్యోగాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు అంతేకాక ఎవరిని నమ్మి ఎటువంటి సొమ్ములు చెల్లించవద్దని ఇది పూర్తిగా ఉచితంగా నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా డిఆర్ఓ వెంకట్రావు వికాస సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మహా న్యూస్ పై భౌతిక దాడులు ప్రజాస్వామ్యానికి విఘాతం

**కాకినాడకలెక్టరేట్:విశ్వం వాయిస్ న్యూస్** హైదరాబాద్ మహా న్యూస్ కార్యాలయం పై బి ఆర్ ఎస్ కు చెందిన వ్యక్తులు దాడులు జరిపి విధ్వంసం సృష్టించటాన్ని జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్ ) తీవ్రంగా ఖండించింది.జిల్లా కలెక్టర్ షాన్మోహన్ కు జాప్ కమిటీ సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.ఎస్.ఎ మ్.కృష్ణంరాజు మాట్లాడుతూ ప్రసారం చేసిన వార్తలపై అభ్యంతరాలు ఉంటే వివరణ ఇవ్వడం, చట్టపరంగా లీగల్ నోటీసులు ఇవ్వడం అలా కాని పక్షం లో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కు పిర్యాదు చేయడం వంటి మార్గాలు ఉండగా, అందుకు విరుద్ధంగా గుండాలతో దాడులు చేయటాన్ని కలెక్టర్ దృష్టికి తెచ్చారు.తెలంగాణ ప్రభుత్వం తక్షణమే దాడులు కు పాల్పడిన బి ఆర్ ఎస్ శ్రేణులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.కాకినాడ జాప్ అధ్యక్షుడు ఎంఎన్ఎస్ కనకాద్రి మాట్లాడుతూ వార్తలపై అభ్యంతరాలు ఉంటే ఏకంగా మీడియా కార్యాలయం పై దాడి చేయడం, రౌడీలతో కలిసి ఆస్తులు ధ్వంసము చేయడం దారుణమని పేర్కొన్నారు. ఇది మీడియా పై బెదిరింపులు గా భావిస్తున్నామన్నా రు. .మహా న్యూస్ కార్యాలయానికి రక్షణ కల్పించడంతోపాటు, కార్యాలయంలో జరిగిన నష్టాన్ని వారి నుంచే రికవరీ చేయాలని, దాడికి పాల్పడిన వారు అందుకు ప్రేరేపించిన వారిపై చట్టపరంగా తక్షణమే చర్యలు తీసుకోవాలని జాప్ నేతలు కోరారు. జిల్లాకలెక్టర్ షాన్మోహన్ సానుకూలంగా స్పందించా రు.ఈ కార్యక్రమంలో మంతెన శ్రీనివాస్ వర్మ, కట్టా వెంకట్, గీసాల శ్రీనివాస్, పరమేష్, శ్రీహరి, వెంకట్,మంగా వెంకట శివ రామకృష్ణ తో పాటు పలువురు జాప్ సభ్యులు పాల్గొన్నారు

## జూలై 9 జాతీయ సమ్మెను జయప్రదం చేయండి....

### ....కనీస వేతనం 26 వేలు చెల్లించాలని కేంద్ర కార్మిక సంఘాల డిమాండ్....



**కాకినాడ రూరల్ : విశ్వం వాయిస్ న్యూస్**కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లు రద్దుచేయాలని, కనీస వేతనం 26 వేలు చెల్లించాలని కోరుతూ జూలై 9 జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కాకినాడ రూరల్ మండలం వలస పాకల గ్రామం, అగ్నికుల క్షత్రియ ఫంక్షన్ హాల్ నందు మండల సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు సిఐటియు కాకినాడ రూరల్ మండల కార్యదర్శి టి. రాజా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే. వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా కార్యదర్శి కె. సత్తిరాజు, ఐఎఫ్టియు జిల్లా నాయకులు జి. ఆదినారాయణ, సిఐటియు నాయకులు చింతపల్లి అజయ్ కుమార్ లు మాట్లాడుతూ బ్రిటిష్ వాడితో కార్మికవర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను సైతం మోడీ మతోన్మాద ప్రభుత్వం భారతీయ కార్మిక వర్గాన్ని యాజమాన్యాలకు బానిసలుగా మార్చేందుకు నాలుగు లేబర్ కోట్లు తెచ్చిందని విమర్శించారు. ఈ లేబర్ కోడ్ ల వల్ల కార్పొరేట్ల లాభాలు పెరిగి, కార్మికులు ఏ హక్కులు లేని బానిసలుగా మారిపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వతంత్రానికి ముందుగాని, తర్వాత గాని వచ్చిన కార్మిక చట్టాలు ఏవి కూడా ఒకరి దయతో వచ్చినవి కాదని, వేలాదిమంది కార్మికులు తమ ప్రాణాలను త్యాగం చేసి సాధించుకున్న హక్కులని గుర్తు చేశారు. 3 నల్ల చట్టలతో రైతులను, 4 లేబర్ కోడ్లలో కార్మికులను కార్పొరేట్లకు దోచిపెట్టేందుకు కరోనా సంక్షోభాన్ని, ఉగ్రవాద సంక్షోభ పరిస్థితులను మోడీ మతోన్మాద ఎజెండాను అమలుపరిచేందుకు, కార్పొరేట్ శక్తులను సంతృప్తి పరిచేందుకు వాడుకుంటుందని విమర్శించారు. ఇటువంటి కార్మిక వ్యతిరేక ప్రజావ్యతిరేక రైతు వ్యతిరేక విధానాలకు సమ్మెల ద్వారా కట్టడి చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. జులై 9 జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ప్రభుత్వ రంగ సంస్థలైన బ్యాంకింగ్, ఎల్ఐసి, పోస్టల్, బిఎస్ఎన్ఎల్ పాల్గొంటున్నారని, ప్రభుత్వ పథకాలలో పనిచేసే ఉద్యోగులు, స్కీం వర్కర్లు, అసంఘటిత కార్మికులు అందరూ కూడా సమ్మెను బలప రచడం ద్వారా మోడీ కార్పొరేట్ మతోన్మాద విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సత్యనారాయణ, శ్రీహరి, బలరాం, రాంబాబు, దుర్గాప్రసాద్, రాజు, శ్రీను, నూకరాజు, సత్తిబాబు, అప్పలరాజు, త్రిమూర్తులు, రాంబాబు, పెన్షనర్స్ జిల్లా నాయకులు విశ్వేశ్వరరావు, ఐఎఫ్టియు నాయకులు ఆర్. రఘువులు, కే. నరసింహ, నోవహు, ఎల్లారావు, నాగేశ్వరరావు, సత్తిబాబు, చందర్రావు, తాతారావు రఘువులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజన కార్మికులు, స్కూలు ఆయాల ధర్నా....

### జనవరి నుండి వేతనాలు లేకపోతే ఎలా బ్రతకాలని ఆవేదన....

### మెనూ ఛార్జి విద్యార్థికి 20 రూపాయలకు పెంచాలని డిమాండ్....



**కాకినాడ, కలక్టరేట్ : విశ్వం వాయిస్ న్యూస్** మధ్యాహ్న భోజన పథక కార్మికుల పెండింగ్ బిల్లులు వేతనాలు విడుదల చేయాలని స్కూలు ఆయాలకు బకాయి పెట్టిన ఆరు నెలల వేతనాలు తక్షణం చెల్లించాలని కోరుతూ సిఐటి ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు జాతీయ ఉపాధ్యక్షురాలు జి.బేబీరాణి, జిల్లా అధ్యక్షులు దువ్వ శేషాబాబ్జి, జిల్లా కార్యదర్శి చంద్రమళ్ల పద్మ మాట్లాడుతూ, కాకినాడ రూరల్ ప్రాంతంలో మధ్యాహ్న భోజన కార్మికుల నుండి గుడి పేరుతో మరియు స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ పేరుతో ప్రతి నెల మామూళ్లు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో శానిటేషన్ పనిచేసే స్కూల్ ఆయాలకు జనవరి నుండి వేతనాలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించలేదని, ఇచ్చే ఆరు వేతనం నెలల తరబడి బకాయి పెడితే కుటుంబాలను ఎలా పోషించుకుంటారని ప్రశ్నించారు. నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరుగుతున్న రోజుల్లో మెనూ ఛార్జీ ప్రతి విద్యార్థికి 20 రూపాయలు లేనిదే వండి పెట్టడం అసాధ్యంగా మారిందని, వంటగ్యాసను ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చిరుద్యోగులను భయభ్రాంతులకు గురి చేస్తూ అక్రమ తొలగింపులు రాజకీయ వేధింపులు అధికమయ్యాయని, తక్షణం వీటిని ఉపసంహరించుకోకపోతే భారీ ఆందోళనలకు సిద్ధపడతామని హెచ్చరించారు. ప్రభుత్వమే కార్మిక చట్టాలను అమలు చేయకపోతే ఎవరికి చెప్పుకోవాలని ప్రశ్నించారు. తక్షణం మధ్యాహ్నం భోజన పథక కార్మికులకు, స్కూలు ఆయాలకు పీఎఫ్, ఈఎస్ఐ, కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు వర్కింగ్ కమిటీ సభ్యులు షేక్ పద్మ, వై సత్యనారాయణ, కాళ్ల నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, మిడ్డే మీల్ సంఘం జిల్లా కార్యదర్శి కరకు సుబ్బలక్ష్మి, కర్రీ మునికంత , లక్ష్మి, మంగ లక్ష్మి, దేవుడమ్మ, వెంకటలక్ష్మి, దుర్గమ్మ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కత్తిపూడి కార్యదర్శిగా వేణుమధుశేఖర్ నియామకం

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడి మేజర్ పంచాయతీ నూతన కార్యదర్శిగా నిమ్మగడ్డ శ్రీవేణు మధు శేఖర్ నియమితులు అయ్యారు. ఈయన ఎస్.అన్నవరం ఆ తర్వాత బెండపూడి పంచాయతీలో విధులను నిర్వర్తించి సాధారణ బదిలీల్లో భాగంగా ఈయన కత్తిపూడి పంచాయతీ కార్యాలయంలో సోమవారం బాధ్యతలను స్వీకరించారు. ఎన్.డి.ఏ. ప్రభుత్వ పాలనలో ఈ పంచాయతీలో కొన్ని నెలలుగా తాత్కాలిక కార్యదర్శులతో పరిపాలన కొనసాగుతున్న నేపధ్యంలో ఎట్టకేలకు పూర్తి స్థాయి బాధ్యతలను మధు శేఖర్ స్వీకరించారు.ఆయన బాధ్యతలు స్వీకరించిన అనంతరం పంచాయతీ కార్యాలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించగా, గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మధు శేఖర్ మాట్లాడుతూ "ప్రజలకు అందుబాటులో ఉండేలా గ్రామ పరిపాలనను ప్రాధాన్యతతో ముందుకు తీసుకెళ్తాను. పారిశుధ్యం, చెత్త నిర్వహణ, తాగునీరు, రోడ్లు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల మెరుగుదలపై దృష్టి సారిస్తాను. గ్రామస్తుల సహకారంతో ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దే లక్ష్యంతో కృషి చేస్తాను." అని చెప్పారు.

# ఎడిటర్ వాయిస్

## రాజకీయాలలో చెరగని ముద్ర వేసిన పిడతల

ఆయన ఒక అరుదైన నాయకుడు. ఏకగ్రీవంగా శాసన మండలికి ఎన్నికైన వ్యక్తి. శాసన సభ, శాసన మండలి రెండింటికీ అధ్యక్షునిగా ఎన్నికైన అరుదైన, అపూర్వ రికార్డును సొంతం చేసుకుని సమర్థ వంతంగా ఉభయ సభలను నడిపి, సామర్థ్యాన్ని చాటి చెప్పిన ఘనుడు. పలు మార్లు జైలు శిక్ష అనుభవించిన ఉద్యమ కారుడు. ప్రొవెన్షియల్ పార్లమెంటేరియన్. ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ తొలి అధ్యక్షుడు. బహుభాషా కోవిదుడు. పాత్రికేయుడు. ఆయనే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలలో తనదైన ముద్ర వేసిన పిడతల రంగారెడ్డి. పిడతల రంగారెడ్డి (నవంబర్ 10, 1917 – జూలై 1, 1991), ఆంధ్రప్రదేశ్ కు చెందిన రాజకీయ నాయకుడు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకరు, శాసనమండలి అధ్యక్షుడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండు సభలకు (శాసనసభ, శాసనమండలి) అధ్యక్షుడిగా పనిచేసిన ఏకైక వ్యక్తి. గిద్దలూరు శాసనసభ నియోజక వర్గం నుండి నాలుగుసార్లు శాసన సభకు ఎన్నికయ్యారు. గిద్దలూరు శాసనసభ నియోజవర్గం ఏర్పడక ముందు 1952లో తొలిసారిగా కంభం శాసనసభ నియోజవర్గం నుండి గెలిచి శాసనసభ సభ్యుడయ్యారు. పిడతల రంగారెడ్డి... ప్రకాశం జిల్లా, రాచర్ల మండలం అనుమలవీడు గ్రామానికి చెందిన పిడతల వెంగళరెడ్డి, పిచ్చమ్మలకు 1917, నవంబర్ 10న రంగారెడ్డి జన్మించారు. 1937లో కొత్తపట్నంలో కాంగ్రేసు పార్టీ సోషలిష్టు విభాగం నేతృత్వంలో జరిగిన రాజకీయ పాఠశాలలో శిక్షణ పొందారు. 1939లో గిద్దలూరులో వ్యక్తిగత సత్యాగ్రహంలో పాల్గొని ఐదు వందల రూపాయల జరిమానా చెల్లించడంతో పాటు ఆరు నెలల జైలు శిక్ష అనుభవించారు. 1940 కర్నూలు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, సత్యాగ్రహంలో పాల్గొని జరిమానా చెల్లించటంతో పాటు జైలు శిక్షను కూడా అనుభవించారు. 1941లో కర్నూలు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని, 500 రూపాయలు జరిమానా తో బాటు 3సంవత్సరముల జైలు శిక్ష అనుభవించారు. 1950వ సంవత్సరములో మద్రాసు శాసనసభ నుండి ప్రొవెన్షియల్ పార్లమెంట్‌కు



# నూతనంగా జిల్లా వినియోగదారుల రక్షణ మండలి సభ్యులతో సమావేశం

**అమలాపురం, జిల్లా ప్రతినిధి, విశ్వం వాయిస్ న్యూస్ జూన్ 30:** నూతనంగా ఏర్పడిన జిల్లా వినియోగదారుల రక్షణ మండలి వినియోగ దారుల హక్కులను రక్షించడానికి ప్రోత్సహించడానికి తోడ్పా టును అందిస్తుందని జిల్లా జాయింట్ కలెక్టర్ నిషా%శీ%తి అన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లాలో నూతనంగా కోనసీమ జిల్లాలో జిల్లా వినియో గదారుల రక్షణ మండలి సభ్యులతో సమావేశం నిర్వహించి మండల విధి విధానాలపై అవగాహన పెంపొందించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా ఏర్పడిన తర్వాత నూతనంగా మండలి నీ ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. వస్తువులు, సేవల నాణ్యత సామర్థ్యం, స్వచ్ఛత ధర ప్రమాణం తెలుసుకునే హక్కుతో పాటు వ్యాపా రంలో అనుచిత పద్ధతుల బారిన పడకుండా విని యోగదారులను కాపా డాల్సిన బాధ్యత కమిటీకి ఉందన్నారు. అణగారిన ప్రజల గొంతుకు ప్రాతినిధ్యం వహించడానికి సామాన్యుల చేతులు ఆయుధంగా ఉత్పాదక విలువైన సహకా రం అందిస్తుందన్నారు. చౌక ధరల దుకాణాలు పెట్రోల్ బంకులు ఎల్పిజి ఏజెన్సీలు ఆరోగ్య సంరక్షణ రంగంలోని ఆసుపత్రులు దయా గ్నోసిస్ సెంటర్లు దోపిడీ లను అరికట్టి పారదర్శ కమైన నాణ్యమైన విధానానికి కట్టుబడి ఉండేలా మండలి పని చేస్తుందన్నారు. ధరలు తూనికలు కొలతలు వ్యత్యాసాలను నివారించ డంతోపాటు ఆహార భద్రతా విషయంలో హోటల్లు రెస్టారెంట్లపై నియంత్రణ, కాలుష్య కారక ఆరోగ్య సమస్యల పట్ల,పరిశుద్ధమైన త్రాగు నీరు సరఫరా పట్ల నాణ్యమైన



విద్యుత్ సరఫరాకై మండలి కృషి చేస్తుందన్నారు. వినియో గదారుల రక్షణ చట్టం ప్రకారం, జిల్లా స్థాయిలో వినియోగదారుల వివా దాలను పరిష్కరించి న్యాయం అందించేందుకు పని చేస్తుందన్నారు. విని యోగదారుల హక్కులపై అవగాహన బాధ్యత మం డల సభ్యులదేనన్నారు. వినియోగదారులకు హక్కుల గురించి భద్రత హక్కు, సమాచారం పొందే హక్కు, ఎంపిక చేసుకునే హక్కు, పరిష్కారం పొందే హక్కు ఉందన్నారు. మోసాలను నివారించడం,తప్పుడు వాణిజ్య పద్ధతులు, లోపభూయిష్టమైన వస్తువులు, నాసిరకం సేవలను గుర్తించి వాటిని అరికట్టడానికి చర్యలు తీసు కోవడం చేయాలన్నారు వినియోగదారుల ఫిర్యా దులను స్వీకరించి, వాటిని పరిశీలించి, త్వరి తగతిన పరిష్కరించి పరిహారాలను అందజే యాలన్నారు. జిల్లా పౌర సరఫరాల అధికారి కడప ఉదయ భాస్కర్ మాట్లా డుతూ వాణిజ్య సంఘాలు, పౌర సమాజ సమూహాలతో కలిసి పనిచేయడంతో పాటుగా వినియోగదారుల రక్షణ మండలి సభ్యులు

వస్తువులు లేదా సేవలకు సంబంధించిన ఫిర్యాదు లను స్వీకరించి విచారణ లు నిర్వహించి, అవసర మైతే సాక్ష్యాలను సేకరి స్తూ వినియోగదారులకు న్యాయబద్ధమైన సేవల ను అందించాలన్నారు. లోపభూయిష్టమైన వస్తువులను మార్చమని, లోపాలను సరిచేయమని, ధరను తిరిగి చెల్లించమని, నష్ట పరి హారం చెల్లించమని లేదా తప్పుడు వాణిజ్య పద్ధతులను నిలిపివే యమని ఆదేశాలు జారీ చేసే అధికారం మండలికి ఉందన్నారు ముందుగా ఏ వ్యాపారి లేదా సేవా ప్రదాత వల్ల నష్టపో యారో వారికి ఒక నోటీసు ద్వారా మీ సమస్యను స్పష్టంగా వివరించి, మీరు ఏమి ఆశిస్తున్నారో తెల పాలన్నారు సాధారణంగా సమస్యను కోర్టుకు వెళ్ల కుండానే పరిష్కరించ డానికి మండలి సహాయ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫ రాల జిల్లా మేనేజర్ పి శ్రీనివాస్, వినియోగ దారుల పోరం సభ్యులు అరిగెల బలరా మ్మూర్తి ఆదిత్య కిరణ్ జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు

# మాదిగల ఆత్మగౌరవం నిలబెట్టిన వ్యక్తి మందకృష్ణ మాదిగ

### మండలంలో పలు కమిటీల నియామకం.. ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఇన్చార్జ్ డాక్టర్ సామ్రాట్ కె.బి మధు మాదిగ

**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్,రిపోర్టర్:** మందకృష్ణ మాదిగ కృషి మేరకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణను అమలు చేయడం మాదిగ జాతి విజయమని వర్ణిస్తూ, మండల కేంద్రమైన రాయవరంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి లంక చందు ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ చంద్రమళ్ల రామకృష్ణ అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇంఛార్జి డాక్టర్ సామ్రాట్ కె.బి మధు మాదిగ పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు జూలై 7వతేది ఎమ్మార్పీఎస్ 31వ వార్షికోత్సవం నాటికి ప్రతి గ్రామం, మండలంలో క్రియాశీలక సభ్యుల కమిటీలను ఏర్పాటు చేయాలని,ఈ క్రమంలో 20 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల లోపు వయసు గల విద్యావంతులైన యువకులను కమిటీల సభ్యులుగా నియమించా లని సూచించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన రాయవరం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ, మండల కమిటీ, మహాజన సోషలిస్ట్ పార్టీ మండల కమిటీ, మాదిగ స్టూడెంట్స్ ఫెడరేషన్ మండల కమిటీ లను నియమించారు రాయవరం గ్రామ కమిటీ అధ్యక్షులు గా గొట్టిముక్కల రాజు, వైస్ ప్రెసిడెంట్ చంద్రమల్ల అశోక్ , సెక్రెటరీ చంద్రమల్ల నిక్కీ, జాయింట్ సెక్రెటరీ చాట్ర సందీప్ కుమార్, ట్రెజరర్ జుత్తుక అభి, సభ్యులుగా యు.సుధీర్, ఎమ్.భాస్కర్, యు. ఆదిత్య,సి.హెచ్ పవన్ లను



నియమించగా, ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షులు గా అయినవిల్లి కిషోర్, అధికార ప్రతినిధిగా వేమగిరి రాజేష్, ఉపాధ్యక్షులుగా లంక ఇస్సాకు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా దోకుబుర్ర అరుణ్, ప్రధాన కార్యదర్శిగా వేమగిరి రమేష్, కార్యదర్శి గా పలివెల ప్రణీత్, సహాయ కార్యదర్శి గా గంపల రాజు, కోశాధికారిగా లంక శ్రీను లను నియమించారు, మండల స్టూడెంట్స్ ఫెడరేషన్ కమిటీని నియమిస్తూ అధ్యక్షులుగా చుక్కా రాజశేఖర్, అధికార ప్రతినిధి చంద్రమల్ల సునీల్, ఉపాధ్యక్షులు చంద్రమల్ల సుదర్శన్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఖండవెల్లి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి తాతపూడి రాకేష్, కార్యదర్శి లంక గంగరాజు, సహాయ కార్యదర్శి చుంద్రు రాజేష్ లను నియమించారు, అనంతరం మాదిగ సామాజిక వర్గం ఎప్పటికీ సైనికులుగా మిగిలిపోక, రాజ్యాధికారం పొందేలా ముందుకు సాగాలని మహాజన సోషలిస్ట్ పార్టీని మందకృష్ణ మాదిగ స్థాపించడం జరిగిందని వివరించి, మహాజన సోషలిస్ట్ పార్టీ మండల కమిటీని నియమించారు. ఈ కమిటీలో అధ్యక్షులు గా మచ్చా అబ్బులు, అధికార ప్రతినిధి చాపల నరేంద్ర, ఉపాధ్యక్షులు దొండపాటి లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లేటి భాస్కర్, ప్రధాన కార్యదర్శి పలివెల సుధీర్, కార్యదర్శి చంద్రమల్ల సంజయ్ రాజు, సహాయ కార్యదర్శి గొర్త విజయ్ కుమార్, కోశాధికారి గా లంక శ్రీను ను నియమించారు. నియమింపబడిన కమిటీలు పేరుకు ఉన్నట్టుగా కాక,చురుకుగా వ్యవహరించాలని సూచిస్తూ జూలై 7 ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం రోజున మండలంలోని ప్రతి గ్రామంలో వేడుకలు ఘనంగా నిర్వహించాలని, సీనియర్ నాయకులతో జెండా ఆవిష్కరణ చేయించి గౌరవించాలని, మండపేట పట్టణంలో జరిగే వేడుకలకు జన సమీకరణ చేపట్టాలని సూచించారు. అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ సామ్రాట్ కె.బి మధు మాదిగ ను అందరూ కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహాజన్ సోషలిస్ట్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ధూళి జయరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి నేదునూరి రాజేష్ మాదిగ, మండపేట నియోజకవర్గ ఇంచార్జ్ చుక్కా శేషు మాదిగ, రాయవరం మండల ఇంచార్జ్ తాతపూడి రత్నం, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మందపల్లి కొండలరావు, ఎం.ఈ.ఎఫ్ సభ్యులు కటకం అబ్బులు మాదిగ సామాజిక వర్గ పెద్దలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మండపేటలో పెరుగుతున్న దొంగల హవా...

### మెడికల్ షాపులో దొంగతనం...



**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేట లో ఇటీవల చోరీలు అధికమయ్యాయి. ఇటీవల సైకిళ్లు, మోటర్ సైకిళ్లు చోరీలు జరుగుతున్నాయి. కాగా ఇటీవల మండపేట మండలం ఇప్పనపాడు లో ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి హైదరాబాద్ వెళ్లగా ఇంటికి వేసిన తాళం పగుల గొట్టి రూ 10 లక్షలు నగదు, కొంత బంగారు ఆభరణాలు కొల్లగొట్టారు. దీనిపై రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.ఇక పట్టణం లో బస్ స్టాండ్ ఎదురుగా ఉన్న జనరిక్ మందుల షాప్ ఎదుట పార్క్ చేసిన హీరో హోండా మోటార్ సైకిల్ చోరీ కి గురైంది. ఇపుడు తాజాగా మండపేట బస్టాండ్ దగ్గర ఉన్న బాలాజీ మొబైల్స్, శ్రీనివాస మెడికల్ షాప్ లలో దొంగలు పడ్డారు. సోమవారం తెల్లవారుజామున షెట్టర్లు బద్దలు కొట్టి దోపిడి చేశారు. మెడికల్ షాపులో లాప్ టప్, నగదు చోరీ చేశారు. మొబైల్స్ లో రిపేర్ ఇచ్చిన పలు మొబైల్స్ చోరీ కి గురయ్యాయి. దుకాణదారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. క్లూస్ టీమ్ సంఘటన స్థలానికి చేరుకున్నారు.టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అధికారులను నిలదీసిన మున్సిపల్ కౌన్సిల్

### భవిష్యత్ అవసరాల మేరకు అదనం గా వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టాలి...

**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేట పట్టణం లో భవిషత్ అవసరాల మేరకు అదనం గా వాటర్ ట్యాంక్ లు నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మెన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు స్పష్టం చేశారు.మండపేట పురపాలక సంఘం సాధారణ సమావేశం చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి అధ్యక్షతన సోమవారం జరిగింది. ఎక్స్ అఫిషియో సభ్యులుగా పాల్గొన్న ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మాట్లాడుతూ ఇప్పుడున్న ట్యాంక్ మరమ్మతులు చేపడుతున్న దృష్ట్యా మరో ట్యాంక్ అదనం నిర్మించేందుకు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. మండపేటలో మంచి నీటి సరఫరా పై ఆయన కౌన్సిల్ లో స్పందించారు. ప్రస్తుతం సాగుతున్న ట్యాంక్ పనులు పై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు అవసరమైన నీటి సరఫరా పై అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రస్తుతం మరమ్మతులు మందకొడిగా చేపడుతున్నారని ఇపుడు సరఫరా చేస్తున్న నీటి ట్యాంక్ లు బిల్లులు సంబంధిత కాంట్రాక్టర్ నుండి వసూలు చేయాలని ఆదేశించారు. చేపట్టిన మరమ్మత్తులు ఎప్పటి లోగా పూర్తి చేస్తారో లిఖిత పూర్వకంగా కాంట్రాక్టర్ నుండి తీసుకోవాలని కమిషనర్ టీవీ రంగారావు ను ఆదేశించారు.

మండపేట దాసిరెడ్డి వారి వీధి, నాళం వారి వీధి లలో నివాసిత ప్రాంతాల్లో వాణిజ్య భవనాలు వెలుస్తున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు మొద్దు నిద్ర పోతున్నారని టిడిపి కౌన్సిలర్ చుంద్రు సుబ్బారావు చౌదరి విమర్శించారు. గతంలో తను ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆరోపించారు. అక్కడ గోడౌన్, షాపింగ్



కాంప్లెక్స్ లు నిర్మించారని దీంతో వాహనాలు పార్కింగ్ కు అవకాశం లేదన్నారు. ఇరుకు రోడ్ లో రాక పోకలు ఇబ్బంది గా మారాయని అవేదన వ్యక్తం చేశారు.కాగా ఇపుడు తాజా గా అదే వీధి లో హోటల్ నిర్మిస్తున్నారని దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా నాళం వారి వీధి పరిస్థితి వుందన్నారు. సంకా వారి వీధి లో గోల్డ్ మార్కెట్ లో ట్రాఫిక్ ఇబ్బందులు వివరించారు. అక్కడ రోడ్ కు అడ్డంగా సైకిళ్లు మోటర్ సైకిళ్లు పెడుతున్నారని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండ పేట తాత్కాలిక ఆక్రమణలు అన్నింటిని తొలగిస్తున్నామని మునిసి పల్ కమీషనర్ టివి రంగారావు అన్నారు. దీనిపై ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మాట్లాడుతూ కౌన్సిలర్ చౌదరి అడిగింది తాత్కాలిక ఆక్రమణలు గురించి కాదని పక్కా భవనాలు తొలగి స్తారా అంటూ ప్రశ్నించారు. గతంలో సర్వే నిర్వహించి ఆక్రమ ణలు తొలగించమని కమిషనర్ టివి రంగారావు చెప్పారు. ఇపుడు తిరిగి సర్వే చేసి ఆక్రమణలు తొలగిస్తామని సమాధానం ఇచ్చారు. ప్లాన్ లేకుండా నిర్మించే భవనాలపై మాత్రం ఆయన స్పందించలేదు.

## మహిళా ఆర్థిక అభివృద్ధికి మెప్మా ఎంతగానో తోర్పడుతుంది...

**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్ :** డ్వాక్రా మహిళలు మెప్మా అర్బన్ మార్కెట్ ద్వారా ఆర్థిక ఎదుగుదలకు ఎంతగానో తోర్పడుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అన్నారు.మండపేట మున్సిపాలిటీ వద్ద ఏర్పాటు చేసిన మెప్మా అర్బన్ మార్కెట్ ను మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మార్కెట్లో ఏర్పాటు చేసిన వస్తువులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మందపల్లి రవి కుమార్,జొన్నపల్లి విజయలక్ష్మి, మెండు బాపిరాజు, నీలం దుర్గ, మొండి భవాని,సిటీ మెప్మా మేనేజర్ సుజాత,కమ్యూనిటీ ఆర్గనైజర్లు, మెప్మా ఆర్పీలు,పొదుపు సంఘాల మహిళలు తదితరులు




## అక్రమ ఇసుక తవ్వకాలకు పాల్పడితే కఠిన చర్యలు కలెక్టర్



**అమలాపురం , జిల్లా ప్రతినిధి, విశ్వం వాయిస్ న్యూస్ జూన్ 30:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అక్రమ ఇసుక తవ్వకాలపై పటిష్ట నిఘా విజిలెన్స్ కొనసాగు తుందని, నదీ గర్భంలో అక్రమ ఇసుక తవ్వకాలు పాల్పడే వారిపై కఠిన చర్యలు గై కొంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. ఇప్పటికే జిల్లాలో పర్యావరణ నిబంధన మేరకు జూన్ 1 నుండి అక్టోబర్ 15 వరకు నదీ గర్భంలో ఇసుక తవ్వకాలు నిలిపివేసి ప్రతి నియోజకవర్గంలో ఇసుక నిల్వ కేంద్రాల ద్వారా ఏ అవసరానికైనా ఇసుకను తరలిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. నదీ గర్భంలో ఇసుక తవ్వకాలు నిర్వహించ కుండా గత మే 31వ తేదీ నుండి ఇసుక రీచుల కు వెళ్లే మార్గాలకు ట్రించు లు త్రవ్వడం జరిగిందని జూన్ 1 నుండి అక్టోబర్ 15 వరకు ఈ నిషేధం అమలవు తుందని ఆయన స్పష్టం చేశారు. కపిలేశ్వరపురం తాత పూడి లలో ఇసుక త్రవ్వకాలకు ఇచ్చిన అనుమతులు కంటే ఎక్కువ పరిమాణంలో ఇసుక రీచులలో తవ్వకాలు అక్రమం గా నిర్వహిస్తున్నారా అనే కోణంలో సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషా%శీ%తి నేతృత్వంలోని రీజనల్ విజిలెన్స్ స్క్వాడ్ బృందంతో తనిఖీలు నిర్వహించి బిల్లులు జనరేట్, ఇసుక విక్రయాల రికార్డులను పరిశీలించారు నదీ గర్భంలో ఇసుక త్రవ్వకాలు ఎట్టి పరిస్థితు ల్లోనూ నిషేధిత సమయంలో నిర్వహించరాదని ఆయన పునరుద్ఘాటించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడు తూ పర్యావరణ నిబంధనల అతిక్రమించరాదన్నారు. భవన, సీసీ రోడ్ల నిర్మాణ రంగాల అవసరాలకు ఇసుక నిల్వ కేంద్రాల నుండి మాత్ర మే ఇసుకను సరఫరా చేస్తా రని ఆమె స్పష్టం చేశారు. జిల్లాలోని ఇసుక రీచ్ లు వద్ద భూగర్భ గనుల శాఖ పటిష్ట నిఘాతో నిషేధపు ఆజ్ఞలు అమలు చేస్తోందని తెలిపారు. నదీ గర్భంలో ఇసుక తవ్వ కాలు నిషేధిత సమయాన్ని దృష్టిలో ఉంచుకొని ఆ మేరకు ఇసుక నిల్వలను చేయడం జరిగిందని ఏ అవసరానికైనా నిల్వ కేంద్రం నుంచి ఇసుకను సరఫరా చేస్తారన్నారు. నదీ గర్భంలో ఇసుక రీచులకు గతంలో ఉన్న రహదారులకు అడ్డంగా ట్రించులు త్రవ్వ వడంతోపాటుగా నదీ గర్భంలోకి వెళ్లే మార్గాలను ధ్వంసం చేయడం జరిగిందని ఆమె తెలిపారు ఈ తనిఖీ కార్య క్రమంలో జిల్లా భూగర్భ గనుల శాఖ సహాయ సంచాల కులు ఎల్. వంశీధర్ రెడ్డి ఆర్డీవో డి అఖిల, తాహ సిల్దార్ డి శ్రీనివాస్, రీజనల్ విజిలెన్స్ స్క్వాడ్ ఏలూరు ఏ జి కిషోర్ బాబు రాయల్టీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

## ఎంపీపీ కేతా శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీ హరీష్ బాలయోగి

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** ఇటీవల మృతి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,రాజోలు ఎంపీపీ కేతా శ్రీనివాస్ కుటుంబ సభ్యులను అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ బాలయోగి పరామర్శించారు. ఈ సందర్భంగా కష్టకాలంలో శ్రీనివాస్ పార్టీకి చేసిన సేవలను మరియు మండల పరిషత్ అధ్యక్షులుగా ప్రజలకు చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు.శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి అండగా ఉంటామని ఎంపీ హరీష్ తెలిపారు.



## జాతీయ డెంగ్యూ మాస ఉత్సవం 2025 గోడ పత్రిక ఆవిష్కరించిన

### డీఎంహెచ్వో ఎం దుర్గారావు దొర

**అమలాపురం, జిల్లా ప్రతినిధి, విశ్వం వాయిస్ న్యూస్ జూన్ 30** కమిషనర్ ఆరోగ్య మరి యు కుటుంబ సంక్షేమ శాఖ వారి ఆదేశాల మేరకు జాతీయ కీటక జనిత వ్యాధి నియంత్రణ కార్యక్రమంలో భాగంగా జాతీయ డెంగ్యూ మాస ఉత్సవం-2025 ను జూలై 1 నుండి నిర్వహి స్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం దుర్గారావు దొర తెలిపారు. సోమవారం స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి నందు ప్రచార గోడప త్రికను ఆయన ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగ్యూ మూలంగాతీవ్రమైన జ్వరం లేదా అంతకంటే ఎక్కువ తలనొప్పి, కీళ్ళు కండరాల నొప్పులు, వణుకు , బలహీనత అలసట వస్తాయన్నారు





చర్మం పై ఎర్రటి దదుర్లు వచ్చే అవకాశం ఉంద న్నారు డెంగ్యూ వ్యాధి రక్త పరీక్ష ఎలిసా ద్వారా నిర్ధారించవచ్చున న్నారు నివారణ కొరకు నిల్వ వున్న నీటిని గుర్తించి పరిశుభ్రత పాటించాలని సూచించారు. నీటి నిల్వ లపై మూతలు పెట్టాల న్నారు.ఇంటిలో ఇంటి చుట్టుప్రక్కల వారంపై బడిన నిల్వ వున్న నీటిని గుర్తించి వాటిని తొల గించాలన్నారు.ఇంటిలో ఇంటి పరిసరాలలో ఉన్న వృధా వస్తువులను తీసివేసి శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంటిలో నున్న నీటి తొట్ల మీద, టాంకుల పైన, సంపుల మీద మూతలు అమర్చడం వంటి జాగ్రత్తలు పాటించాల న్నారు. డెంగ్యూ వ్యాధి పై అహగాహనను పెంపొం దించి, వ్యాధి లక్షణాలు న్న వారిని సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రా నికి తగిన చికిత్స కొరకు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో డి సి హెచ్ ఎస్ డాక్టర్ కార్తీక్, ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్ కే శంకర్రావు అదనపు డి ఎం అండ్ హెచ్ ఓ సి హెచ్ వి వరలక్ష్మి, మలేరియా అధికారి ఎన్ వెంకటేశ్వరరావు ఆసుపత్రి వైద్యాధి కారులు సిబ్బంది పాల్గొ న్నారు



# ఎన్‌డిఏ ఏడాది పాలనా విజయాలను నెలంతా వివరించాలి

## ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పిలుపు

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో త్వరలో నిర్వహించే పార్టీ సంస్థాగత ఎన్నికల సన్నద్ధతపై ప్రత్తిపాడులోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ అధ్యక్షతన నియోజవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమీక్షా సమావేశాన్ని సోమవారం మధ్యాహ్నం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి పూర్తి అయ్యిన ఈ తొలి ఏడాదిలో ప్రభుత్వం సాధించిన విజయాలను "ఏడాది సుపరిపాలనలో తొలి అడుగు పేరిట" జూలై నెలంతా ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ప్రజలను చైతన్యవంతం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపును ఇచ్చారు అన్నారు. కూటమి పాలనలో ప్రభుత్వ చేసిన చేసిన ప్రతి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమం, చేసిన ప్రతి మంచి పనిని ప్రజలకు తెలపాలని రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు, ఇతర నాయకులకు ముఖ్యమంత్రి, విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ దిశా నిర్దేశం చేసారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పార్టీ సంస్థాగత ఎన్నికలు, భవిష్యత్తు ప్రణాళిక, ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, రాష్ట్ర ప్రగతిపై కార్యకర్తలు, నాయకులు నియోజక వర్గంలో విస్తృత ప్రచారాన్ని నిర్వహించాలి అన్నారు. మారుమూల ప్రాంతాలకు సైతం రోడ్లను నిర్మించాం. కాంక్రీటు సిమెంట్, తారు రోడ్లను నిర్మించాం. సాగునీటి కాలువలను అభివృద్ధి చేసాం. గోశాల, ఏలేశ్వరంలో డిగ్రీ కాలేజీ, పెదమల్లాపురం రోడ్డు, వాటర్ ట్యాంకులు, అంగన్వాడి భవనాలు, వివిధ పాఠశాలలకు అదనపు అదనపు తరగతి గదులు తదితరాలను నిర్మించాం. పాఠశాలలను ఉన్నతీ కరించాం.



నియోజవర్గానికి అవసరమైన నిధులను తీసుకు రావడానికి అసెంబ్లీ వేదికగా పలుమార్లు విజ్ఞప్తి చేశాను. వివిధ శాఖల మంత్రులను కలుస్తూ నియోజకవర్గ సమస్యలను విన్నవించాను. ఈ ఏడాది కాలంలో ఇప్పటి వరకు ఎవరూ చేయని మంచి అభివృద్ధి పనులను నియోజకవర్గంలో చేసాం. ఈ సంఘటనలు, విజయాలను సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం పేరిట ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరుతున్నా అన్నారు. నేను ఎమ్మెల్యేగా ఇప్పటికే కోట్లాది రూపాయలతో ఈ చేపట్టిన అభివృద్ధి పనుల విజయాలు అన్నింటినీ కూడా ఇంటింటికీ, ప్రజల్లోకీ తీసుకు వెళ్లాల్సిన బాధ్యత కూడా మనపైనే ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నా గెలుపునకు నియోజకవర్గ పార్టీ నేతలు, కార్యకర్తలు, శ్రేణులు చేసిన కృషిని, త్యాగాలు, పడ్డ ఇబ్బందులను ఎన్నటికి మర్చిపోను. దివంగత నేత స్వర్గీయ వరుపుల రాజా అభిమానులుగా రాజా, మా కుటుంబం ఉన్నతి కోసం నిరంతరం మీరు శ్రమించారు. ఎన్నో త్యాగాలు చేసారు. రాజా భౌతికంగా దూరమైనప్పుడు మాకు అండగా నిలిచారు. నన్ను మీ ఇంటి ఆడపడుచుగా ఆదరించారు. ఊహించని ఆధిక్యంతో గెలిపించారు. ఎన్.డి.ఏ. పార్టీల నేతలు, కార్యకర్తల అభిమానంతో, ఆశీస్సులతో శాసన సభలో ఎమ్మెల్యేగా అడుగు పెట్టాను. మీ అందరి ఋణం తీసుకోవలసిన ఆవశ్యకత, భాధ్యత విధిగా నాపై ఉంది. నా విజయాన్ని మీ అందరి విజయంగా భావించి భవిష్యత్తులో మీ అందరికీ అండగా ఉంటానని, అందరి కోసం పని చేస్తానని, సభాముఖంగా తెలుపు తున్నానని కృతజ్ఞతా భావంతో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పేర్కొన్నారు. నియోజకవర్గం పార్టీ పరిశీలకుడు మెట్ల రమణబాబు మాట్లాడుతూ... నియోజకవర్గ పార్టీ శ్రేణులు అంతా నాయకురాలు సత్యప్రభ నిర్ణయానికి కట్టుబడి ఏకగ్రీవంగా మద్దతు ప్రకటించడం అభినందనీయం అన్నారు. మండల పార్టీ కమిటీలు, ఎన్నికల నిర్వహణా కమిటీల నియామకంలో నియోజవర్గ పార్టీ శ్రేణులు అంతా పార్టీ ఇంఛార్జి సత్యప్రభ నిర్ణయాన్ని ఏకగ్రీవంగా అంగీకరిస్తామని నేతలు ప్రకటించారు. నాయకురాలి నిర్ణయాలకు మద్దతు ప్రకటించారు. ఎమ్మెల్యే పనితీరుకి అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ పార్టీ సీనియర్ నేత పర్వత సురేష్, శంఖవరం మండల పార్టీ అధ్యక్షుడు బద్ది రామారావు తదితరులు మాట్లాడారు. రౌతులపూడి ఎంపీపీ. గంటిమళ్ళ రాజ్యలక్ష్మి, టిడిపి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి పైసాను రైతుల ఖాతాలో జమ చేస్తాం- కడలి ఈశ్వరి.



**కాకినాడ రూరల్: విశ్వం వాయిస్ న్యూస్.** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం బకాయి ఉన్న ధాన్యం కొనుగోలు సొమ్ములను జమ చేస్తుందని రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ మరియు ఉభయగోదావరి జిల్లాల కన్వీనర్ జనసేన వీర మహిళ కడలి ఈశ్వరి అన్నారు. ఈ విషయాన్ని ఆమె పి. గన్నవరం మీడియా ద్వారా సోమవారం తెలియజేశారు. విజయవాడలో జరిగిన రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ల సమావేశంలో రైతులకు బకాయి ఉన్న ధాన్యం సొమ్ములు చెల్లించాలని తీర్మానించినట్లు తెలిపారు. సమావేశంలో కమిషనర్ స్పందిస్తూ తక్షణమే రైతులకు ధాన్యం కొనుగోలు బకాయి రూ. 300 కోట్లు చెల్లించనున్నట్లు మిగిలిన రూ. 600 కోట్లను కూడా రెండు మూడు రోజులలో రైతుల ఖాతాలో జమ చేస్తామని తెలియజేశారన్నారు. రైతులెవరు ఆందోళన చెందవద్దని రైతులకు ధాన్యం పై రావాల్సిన ప్రతి పైసా అందుతుందన్నారు. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వం అని ఆమె అన్నారు.

## పేదవారి ఆకలి తీర్చేందుకే అన్న క్యాంటీన్ గోకవరం క్లస్టర్ ఇంచార్జ్ కన్నబాబు

ఎమ్మెల్యే , టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ తలపెట్టిన అన్న క్యాంటీన్ కొనసాగింపులో భాగంగా అన్నదానం నిర్వహించిన కన్నబాబు




**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** పేదవారి ఆకలి తీర్చేందుకే అన్న క్యాంటీన్ లక్ష్యమని గోకవరం మండల క్లస్టర్ ఇంచార్జ్ కన్నబాబు అన్నారు. జగ్గంపేట శాసనసభ్యులు టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ తలపెట్టినటువంటి అన్నా క్యాంటీన్ కొనసాగింపులో భాగంగా సోమవారం జగ్గంపేటలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద అన్న క్యాంటీన్ నిర్వహించడం జరిగిందన్నారు. యువ నాయకులు కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ఎప్పటికప్పుడు పర్యవేక్షణలో దిగ్విజయంగా ఈ కార్యక్రమం ముందుకు సాగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదల ఆకలి తీర్చడం కోసం చేపట్టిన అన్న క్యాంటీన్ ను గత వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేసి పేదల పొట్ట కొట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం సారధ్యంలో రాష్ట్రంలో మరల అన్న క్యాంటీన్ కొనసాగించడం ఎంతో సంతోషదాయకమన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు,జగ్గంపేట మండల అధ్యక్షులు మారిశెట్టి భద్రం, రాష్ట్ర ఆర్యవైశ్య సంఘ డైరెక్టర్ కొత్త కొండబాబు , నియోజవర్గ సమన్వయ కమిటీ సభ్యులు మండిగగంగాధర్, గోకవరం మండల టిడిపి మీడియా కోఆర్డినేటర్ కొంగరపు రాజు, దాపర్తి సీతారామయ్య, బోలగుండ రాజారెడ్డి, పాండ్రంగి రాంబాబు, మారిశెట్టి గంగ, మారిశెట్టి రాధా, దేగల సత్యనారాయణ , కాజా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్ చైర్మన్ గల్లా రామచంద్రరావు (రాము) పుట్టినరోజు వేడుకలు

కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, మణి దంపతులు






భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్ చైర్మన్, జగ్గంపేట నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి జ్యోతుల నెహ్రూ ప్రియ శిష్యుడు గల్లా రామచంద్రరావు (రాము) పుట్టినరోజు వేడుకలు జగ్గంపేట మండలం ఇర్రిపాక ఎమ్మెల్యే స్వగృహంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ మణి దంపతులు హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా గల్లా రాము మాట్లాడుతూ దైవ సమానులు నా గురువు జ్యోతుల నెహ్రూ సమక్షంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకోవడం పుణ్య దంపతుల ఆశీస్సులు తీసుకోవడం చాలా ఆనందంగా ఉందని జగ్గంపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల కూటమి నాయకులు సోషల్ మీడియా ద్వారా, ఫోన్ ద్వారా వ్యక్తిగతంగా నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో గోకవరం సొసైటీ చైర్మన్ ఘాజింగం సత్తిబాబు, జగ్గంపేట నియోజకవర్గం తెలుగు యువత ఉపాధ్యక్షులు బద్ది సురేష్, నాగం వెంకటపతి, దాసరి సీతారామకృష్ణ, గేద్దం బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగాఇర్రిపాక పంచాయతీ కార్యదర్శి వత్సవాయి రాజన్ రాజు

# పదవీ విరమణ ఆత్మీయ అభినందన సన్మాన సభ

ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** స్థానిక గోకవరం రోడ్ లోని కాపు కళ్యాణ మండపంలో జగ్గంపేట మండలం ఇర్రిపాక పంచాయతీ కార్యదర్శి వత్సవాయి రాజన్ రాజు పదవీ విరమణ ఆత్మీయ అభినందన సన్మాన సభ జగ్గంపేట మండలం ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి చంద్రశేఖర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్య అతిథులుగా హాజరై రాజన్ రాజు సుభద్ర రాణి దంపతులను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా నాకు ఎంతో సన్నితంగా ఎన్నో విలువైన సలహాలు ఇచ్చిన రాజన్ రాజు పదవీ విరమణ కార్యక్రమంలో పాలుపంచుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ నాకెంతో ఇష్టమైన వ్యక్తి అని రాజన్ రాజు అని ఆయన ఉద్యోగం చేస్తున్నప్పుడు నుండి మన నియోజకవర్గంలో పనిచేస్తూ గ్రామాల అభివృద్ధి ఎంతో కృషి చేశారని నేను అధికారంలో లేనప్పుడు పక్క నియోజకవర్గాల్లో పనిచేసిన వారిని తదుపరి మా గ్రామంలో పంచాయతీ సెక్రటరీగా పనిచేస్తూ పదవీ విరమణ చేయడం ఇప్పటినుండి జీవితాన్ని జీవిత భాగస్వామితో కలిసి ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని ఇప్పటినుండి మీ విలువైన సమయాన్ని మాకు అందించి మాతో పని చేయాలని కోరారు. ఆయనతో పనిచేసిన సెక్రటరీలు, పంచాయతీ సిబ్బంది ఆయన సేవలు నెమరు వేసుకుంటూ ఆయన బూరుగుపూడి గ్రామాన్ని దేశంలోనే ఒక ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, దాట్ల కృష్ణ వర్మ, జంపన సీతారామచంద్ర వర్మ, దాట్ల సూరిబాబు రాజు, వత్సవాయి సత్యనారాయణ రాజు, అడబాల వెంకటేశ్వరరావు, దాట్ల సత్యనారాయణ రాజు, దాట్ల రామచంద్ర రాజు, జంపన రవి వర్మ, జగ్గంపేట ఎమ్మార్వో, ఘాజింగం సత్తిబాబు, బచ్చల సుధీర్, గల్లా రాము, ఈవోపీఆర్డి భాస్కర్ రావు, జగ్గంపేట పంచాయతీ కార్యదర్శి శివ, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజపూడి హై స్కూల్ విద్యార్థులకు జగ్గంపేట సిఐ వై ఆర్‌కె శ్రీనివాస్ ఆధ్వర్యంలో

# ర్యాగింగ్ ఈవిటేజింగ్ పై అవగాహన కార్యక్రమం




**జగ్గంపేట: విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యా సంస్థల వద్ద ఎటువంటి ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ లేదా ఇతర న్యూసెన్స్‌లకు తావు లేకుండా చూడాలని, విద్యార్థుల రక్షణకు కఠిన ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాల ప్రకారం, జగ్గంపేట మండలం రాజపూడి హైస్కూల్‌లో సోమవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని జగ్గంపేట సిఐ వై ఆర్ కె శ్రీనివాస్ నిర్వహించారు . ఈ సందర్భంగా, విద్యార్థులకు ప్రశాంత వాతావరణంలో విద్యను అభ్యసించాలనే సలహా ఇవ్వడం జరిగింది. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, గొడవలు లాంటి చర్యలు తీసుకుంటే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని, ఆ విధంగా పాల్పడకూడదని స్పష్టంగా హెచ్చరించారు. ఇక మత్తు పదార్థాలు, పానీయాలను ఉపయోగించడం లేదా వాటిని తీసుకువచ్చే ప్రయత్నాలు చేయకూడదని విద్యార్థులకు సూచించారు. ఎవరైనా ఈ విధమైన దురాక్రమణలు చూస్తే వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్లకు 100 లేదా 112 లేదా 9440796569, 9440796529 నంబర్లకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ పోలీసు విభాగం అధికారులు వారితో కలిసి చర్చించి, స్కూల్ వద్ద శాంతి భద్రతల పరిస్థితి, విద్యార్థుల రక్షణ, భద్రత అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఏ విధమైన సమస్యలు లేదా న్యూసెన్స్ ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. పోలీస్ డిపార్ట్మెంట్ 24%ఇ%7 విద్యార్థుల రక్షణ కోసం అందుబాటులో ఉంటుందని, పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఇలా పోలీసు శాఖ చొరవతో విద్యార్థులు భయభ్రాంతులు లేకుండా చదువుకోవడానికి, మంచి భవిష్యత్తును నిర్మించుకోవడానికి సానుకూల వాతావరణం కల్పించబడుతుందని జగ్గంపేట సీఐ వై ఆర్ కె శ్రీనివాస్ తెలియజేశారు. కార్యక్రమంలో హైస్కూల్ హెచ్.ఎం. శ్రీ కే. సుబ్బారావు, ఉపాధ్యాయులు ఎం.కె మొహిద్దిన్, శ్రావణి, చంద్రశేఖర్, నాని బాబు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపిన కిడ్నాపైన బాలిక కుటుంబ సభ్యులు.....



**కాకినాడ క్రైమ్: విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా కరప పోలీస్ స్టేషన్ పరిధిలో రాజస్థాన్ కు చెందిన బంజారా పాయల్ (వయస్సు 15) అనే బాలికను అదే గ్రామానికి చెందిన యువకుడు ఈనెల8న ప్రేమ పేరుతో, మోసంతో కిడ్నాప్ చేయడం జరిగింది. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదుపై జిల్లా ఎస్పీ ఆదేశాలతో కరప పోలీస్ లు, కాకినాడ రూరల్ సిఐ ఆధ్వర్యంలో వేగంగా స్పందించి, గాలింపు చేపట్టి బాలికను కర్ణాటక రాష్ట్రములో శనివారం గుర్తించి, బాలికను క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ నేపథ్యంలో బాలిక తల్లిదండ్రులు, బంధువులతో కలిసి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చి జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ని కలిసి తమ పాపను క్షేమంగా తమకు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## నవోదయం 2.0 లో నాటు సారాయి రహిత గ్రామం

ఎక్సైజ్ సి ఐ కె రామ్మోహన్ రావు వెల్లడి




**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లాకాకినాడ రూరల్ మండలంలోని సామర్లకోట ఒక పెద్ద గ్రామంలో ఉన్నటువంటి మూడు గ్రామాలను నాటు సారాయి రహిత గ్రామంగా ఎక్సైజ్ సి ఐ కె రామ్మోహన్రావు ప్రకటించారు. వివరాల ప్రకారం సోమవారం సిఐ కె రామ్మోహన్రావు ఆధ్వర్యంలో సామర్లకోట మండలంలోని ఉండూరు సచివాలయం వద్ద గ్రామసభ నిర్వహించారు. సిఐ మాట్లాడుతూ గతంలో సామర్లకోట మండలం ఉండూరు గ్రామ పరిధి ప్రాంతాలలో నాటు సారాయి విక్రయం అధికంగా ఉండేదని, ఇటీవల ప్రభుత్వం నవోదయం 2.0 పథకం ప్రవేశపెట్టి విస్తృతంగా ప్రచారం మొదలుపెట్టి ఆయా గ్రామాల్లోని ప్రజలు సారాయి జోలికి పోకుండా జీవనోపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకుందని అన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల సహకారం సమన్వయంతో కాకినాడ రూరల్ మండలం, సర్పవరం, తిమ్మాపురం గ్రామాల్లో కూడా గతంలో నాటు సారాయి విక్రయాలు ఎక్కువగా ఉండేవని, నవోదయం 2.0 ప్రవేశపెట్టిన తర్వాత అక్కడ కూడా ఈ విధంగా గ్రామసభలు నిర్వహించి ప్రజలకు నాటు సారాయి వల్ల కలిగే అనారోగ్యతలు గురించి వివరించి, జీవనోపాధి చేసుకునే విధంగా ప్రోత్సహించే నాటు సారాయి రహిత గ్రామాలుగా మార్చిదిద్దామని అన్నారు. ఎక్కడైనా గ్రామాల్లో నాటు సారాయి తయారీ మరియు విక్రయాలు జరిగితే వెంటనే ఎక్సైజ్ శాఖకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ కే రామ్మోహన్రావు, ఎస్సైలు ఎం వి వి బి కుమార్, బి ఎన్ ఎస్ వరహాలు, ఎక్సైజ్ సిబ్బంది, సామర్లకోట మండలం లోని ఉండూరు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ 913వ రోజు అభాగ్యలకు అన్నదానం




**తాళ్ళరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలంలోని తాళ్ళరేవు లయన్స్ క్లబ్ ద్వారా అభాగ్యులకు అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఆదివారం నాటికి ఈ కార్యక్రమం ప్రారంభించి 913 రోజులవుతుందని తెలిపారు. ఎన్నో రోజులుగా ఈ కార్యక్రమం దాతల సహకారంతో మరియు లయన్స్ క్లబ్ సభ్యుల సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తున్నామని లయన్స్ క్లబ్ రీజియన్ చైర్ పర్సన్ బిల్లకుర్తి శ్రీనివాస రెడ్డి అన్నారు. మండలంలోని పలువురు అభాగ్యులకు అన్నదానం కార్యక్రమం ద్వారా భోజనాలు మరియు కూల్ డ్రింక్స్ అందజేశారు. లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలను పలువురు నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ తాళ్ళరేవు రీజియన్ చైర్ పర్సన్ బిల్లకుర్తి శ్రీనివాస్ రెడ్డి, తాళ్ళరేవులయన్స్ క్లబ్ సభ్యులు దాతలు పాల్గొన్నారు.

విశ్వం వాయిస్

తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్



## జూలై 1 న సీఎం పర్యటన నేపథ్యం లో కట్టుదిట్టమైన ఏర్పాట్లు

కొవ్వూరు నియోజకవర్గం మలకపల్లిలో సభాస్థలిని స్వయంగా పరిశీలించి ప్రజాప్రతినిధులకు , అధికారులకు దిశానిర్దేశం చేసిన మంత్రి కందుల దుర్గేష్

వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి పెట్టాలని సూచన



**కొవ్వూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** జూలై 1 వ తేదీన కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం మలకపల్లిలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రానున్న నేపథ్యంలో మంత్రి కందుల దుర్గేష్ ఆర్డీవో కార్తీధాత్మ సభా ప్రాంగణాన్ని పరిశీలించి అధికారులకు దిశానిర్ధేశం చేశారు. ఈ మేరకు సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్ . చినరాముదు, రాజమండ్రి ఆర్డీవో ఆర్ . కృష్ణనాయక్, కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, అదనపు ఎస్పీ ఎమ్. మురళీకృష్ణ , డీఎస్పీ జి.దేవకుమార్ తదితర జిల్లా పోలీస్ యంత్రాంగంతో ఏర్పాట్లపై మంత్రి కందుల దుర్గేష్ సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు, స్థానిక కూటమి నాయకులతో సమావేశం నిర్వహించి దిశానిర్ధేశం చేశారు. అన్ని శాఖలు బాధ్యతాయుతమైన విధులు నిర్వర్తించాలని, కార్యక్రమం విజయవంతం చేయడానికి కృషి చేయాలని మంత్రి దుర్గేష్ అధికారులను ఆదేశించారు. సమర్థవంతమైన భద్రతా ఏర్పాట్లు,హెలిప్యాడ్, రూట్ మ్యాప్, ఇతర ఏర్పాట్లు చేయాలని, వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి పెట్టాలని మంత్రి దుర్గేష్ సూచించారు.

## ఎర్రకాలువ ముంపునకు గురై పంట నష్టపోయిన రైతులకు రూ.5.22 కోట్ల ఇన్ పుట్ సబ్సిడీ విడుదల

సీఎం చంద్రబాబునాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మంత్రి కందుల దుర్గేష్

మంత్రి కందుల దుర్గేష్ చొరవతో ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల కావడంపై నియోజకవర్గ రైతాంగం హర్షం



**నిడదవోలు, విశ్వం వాయిస్ న్యూస్ :**2024 జూలై నెలలో కురిసిన భారీ వర్షాలు, వరదల ధాటికి నిడదవోలు నియోజకవర్గంలోని ఎర్రకాలువ ముంపునకు గురై పంట నష్టపోయిన 4,631 మంది రైతులకు రూ. 5.22 కోట్ల ఇన్ పుట్ సబ్సిడీ అందించినట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఇన్ పుట్ సబ్సిడీ విడుదల చేసినందుకు నియోజకవర్గ రైతాంగం తరపున సీఎం చంద్రబాబునాయుడుకు మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మంత్రి కందుల దుర్గేష్ చొరవతో తమకు ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల కావడంపై నియోజకవర్గ బాధిత రైతాంగం హర్షం వ్యక్తం చేసింది. మంత్రి దుర్గేష్ కు కృతజ్ఞతలు తెలపడమే గాక, సమస్యల పరిష్కారంలో చూపిన చొరవను ప్రశంసించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, 2024 జూలై నెలలో కురిసిన భారీ వర్షాల కారణంగా నిడదవోలు నియోజకవర్గంలోని ఎర్రకాలువ పొంగిపొర్లి, పలు గ్రామాల్లో పంటలు ముంపునకు లోనయ్యాయన్నారు. ఆ పరిస్థితులను తాను ప్రత్యక్షంగా చూశానని మంత్రి పేర్కొన్నారు. అనేక ప్రాంతాల్లో 3,071.41 హెక్టార్లలో పంటలు నష్టపోయి రైతులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ఈ పరిస్థితులను గమనించి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని, కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో స్పందించి 4,631 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ. 5 కోట్ల 22 లక్షల 919 వేల పంట నష్టపరిహార సహాయం అందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. వర్షాకాలం ప్రారంభం కావడం, నాట్లు వేస్తున్న సమయంలో ఈ ఇన్ పుట్ సబ్సిడీ సాయం అందడంతో రైతులకు ఉపశమనం లభించిందని ఆయన అన్నారు. రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మంత్రి దుర్గేష్ అన్నారు. గత ప్రభుత్వం ఎర్రకాలువ వరద నియంత్రణకు దీర్ఘకాలిక పరిష్కారం కోసం ఏ చర్యలు చేపట్టకపోవడం వల్ల ప్రతి సంవత్సరం రైతులు నష్టాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో త్వరలోనే ఎర్రకాలువ ఆధునీకరణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఎర్రకాలువ ముంపు శాశ్వత పరిష్కారం కోసం సమగ్ర ప్రణాళిక రూపొందించి అమలు చేస్తామని వెల్లడించారు..

## ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి

- అన్ని సమస్యలకు పరిష్కారం చూపిస్తాం: ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు
- 24... 30 డివిజన్లలో పర్యటన



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ , జూన్ 30 :** కూటమి ప్రభుత్వానికి ముందు... తరువాత అనే రీతిలో నగరంలో అభివృద్ధి పనులు చేస్తున్నామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పేర్కొన్నారు. స్థానిక 24... 30 డివిజన్లలో సోమవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా డివిజన్లలోని ప్రాంతాల్లో స్థానిక నాయకులతో పర్యటించి స్థానిక ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. శిధిలమైన డ్రైనేజీలు, అధ్వాన్నంగా ఉన్న రోడ్లను స్వయంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ గుర్తించి వాటి నిర్మాణానికి సత్వరం చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ అధికారులకు సూచించారు. గత వైకాపా మాదిరిగా అభివృద్ధిని ఏదో నాలుగైదు ప్రాంతాలకే పరిమితం చేయకుండా నగరంలోని ప్రతి ప్రాంతంలో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. ప్రతి డివిజన్‌లో ప్రతి మెయిన్ రోడ్డుకు ఆనుకున్ని ఉన్న ఇంటర్నల్ రోడ్ల నిర్మాణాలు కూడా జరుగుతున్నాయన్నారు. వాటితో పాటు ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. వైకాపా ఐదేళ్ల నిర్లక్ష్యంతో వదిలేసిన నగరంలోని ప్రతి ప్రాంతాన్ని కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందన్నారు. తమది ప్రజల సంక్షేమం కోరుకునే ప్రభుత్వమన్నారు. ఎక్కడ ఏ పని అవసరమో తెలుసుకుని ప్రజల ఆలోచనలకు తగ్గట్టు పనులు చేస్తున్నామన్నారు. ఏడాది కాలం నుంచి నగరంలో రూ. 250 కోట్లతో అభివృద్ధి పనులు చేసుకుంటూ వెళుతున్నామన్నారు. పనుల్లో కానీ... ఆ పనుల్లో నాణ్యత విషయంలో కానీ ఎక్కడా రాజీ పడకుండా పనులు జరుగుతున్నాయని, భవిష్యత్తులో ఇదే పందా కొనసాగుతూ ఉంటుందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. నగరంలో అన్ని పార్కులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. అన్ని పార్కుల్లో జిమ్ పరికరాలు, పిల్లల ఆట వస్తువులు, పార్కుల చుట్టూ ప్రహరీ గోడ, గ్రంధాలయాలు, వాకింగ్ ట్రాక్లు తదితర సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. గత వైకాపా పాలకులు అనాలోచితంగా చేపట్టిన పనులు కారణంగా స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వాటన్నింటినీ తాము సరి చేస్తున్నామన్నారు. ప్రజలకు ఏది అవసరమో ఆ పనులే చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ బద్ధమైన ఎస్సీ కమిషన్ చైర్మన్ గా నియమితులు కావడం ఆనందాయకం..

- ఎట్రాసిటీ కేసులు లేని రాష్ట్రంగా తీర్చి దిద్దాలి : కెన్నెడీ బాబు గొల్లపల్లి
- రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ కు శుభాకాంక్షలు



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** అణగారిన వర్గాల అభ్యుదయ విధాత,విజ్ఞాన చైతన్య కిరీటి, జనాభాంధవ,పేదలపాలిటి పెన్నిధి, ఉపాధ్యాయ నేత,విద్యార్థుల అభివృద్ధి కాంక్షపరుడుగా మంచి పేరు ప్రఖ్యాతులు సాధించి, రాజ్యాంగ బద్ధమైన రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ గా నియమితులు కావడం చాలా ఆనందాయకం.. ఎట్రాసిటీ కేసులు లేని రాష్ట్రంగా తీర్చి దిద్దాలని వారిని ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కెన్నెడీబాబు గొల్లపల్లి ఒక ప్రకటనలో కోరారు.


## “ఆహా ఏమి రుచి”.. పాఠశాల మధ్యాహ్న భోజనం పై కలెక్టర్ ప్రశంస

**విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన కలెక్టర్, జేసి**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్, జూన్ 30:** తాళ్లపూడి మండలం మలకపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ప్రశాంతి సోమవారం ఆకస్మికంగా సందర్శించి, మధ్యాహ్నం భోజనం నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి కలెక్టర్ సహ పంక్తి భోజనం చేశారు. భోజనం చాలా బాగుందని ప్రశంసించారు. “ప్రతిరోజు ఇలాగే ఉంటుందా” అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజనం నిర్వహిస్తున్న తీరుపై కలెక్టర్ పి ప్రశాంతి సంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్ తో పాటు సంయుక్త కలెక్టర్ ఎస్. చిన్న రాముడు, కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత కూడా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కలెక్టర్ తమ పాఠశాలకు రావడంపై విద్యార్థులు, ఉపాధ్యాయులు , మిడ్ డే మిల్ సిబ్బంది ఆనంద వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పలు అంశాలపై మాట్లాడుతూ, భవిష్యత్తులో ఏమి కావాలి అనుకుంటున్నారు అంటూ కుశల ప్రశ్నలు వేయడం జరిగింది. అంతే ఉత్సాహంతో కలెక్టర్ అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల్లో కలెక్టర్ వెంట జిల్లా పాఠశాల విద్యాధికారి కే. వాసుదేవరావు తదితరులు ఉన్నారు.

## రఘుదేవపురంలో నిబంధనలకు విరుద్ధంగా ఎస్వీ వైన్ షాప్



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవపురంలోని ఎస్ వి వైన్స్ షాపు రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ అనుమతి లేని ఓపెన్ పర్మిట్ రూమ్‌లను నడుపుతోందని తీవ్ర ఆరోపణలువెల్లువెత్తు తున్నాయి. ఎస్ వి వైన్స్ షాపులో ఒకవైపు మద్యం విక్రయాలు జరుగుతుండగానే మరోవైపు వినియోగదారులకు త్రాగునీరు,గ్లాసులు, మరియు తినుబండారాలను కూడా విక్రయిస్తున్నట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వ మద్యం నియంత్రణ నిబంధనల ప్రకారం వైన్స్ షాపులు కేవలం మద్యం అమ్మకాలకు మాత్రమే పరిమితం కావాలి. అక్కడికక్కడే మద్యం సేవించడానికి వీలుగా ఎలాంటి ఏర్పాట్లు చేయకూడదు. అలాగే అనుబంధ వస్తువులను విక్రయించకూడదు. బహిరంగంగా తాగుతూ ఖాళీ సీసాలను చెల్లాచెదురుగా రోడ్డుకు ఇరువైపులా పడవేస్తున్నారు. బహిరంగంగా తాగుతున్నా, సంబంధిత షాపు యాజమాన్యం పట్టించుకోవడం లేదు. పోలీసు వారు కూడా పట్టించుకున్న దాఖలాలు లేవు. స్మశానానికి వెళ్లే దారిలోనే ఈ వైన్ షాప్ ఉండడం వల్ల వెళ్లేవారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై ముడుపులు బాగానే అందుతున్నాయనే ఆరోపణలు మండల ప్రజల నుండి వెలువెత్తుతున్నాయి. ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## 2,35,841 పింఛన్ దారులకు రూ.102.94 కోట్లు చెల్లిస్తాం:

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లాలో 2,35,841 పింఛన్ దారులకు రూ.102.94 కోట్లు చెల్లించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి సోమవారం ఒక ప్రకటనలో తెలియచేసారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు మంగళవారం జూలై ఒకటవ తేదీన ఇంటి వద్ద లబ్ధిదారు లకు పెన్షన్ పంపిణీ చేస్తున్న కార్యక్రమంలో పాల్గొననున్నట్లు తెలిపారు. సదరు పర్యటన లో భాగంగా మార్గదర్శు లతో కలిసి ఆయా లబ్ధిదారులకు ఆర్థిక భద్రత, కుటుంబాలకి భద్రత కలుగ చేసే కార్యక్రమంలో పాల్గొననున్నట్లు తెలిపారు. కొవ్వూరు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో 30,569 మండి పింఛనుదారులకు రూ.13.29 కోట్లు చెల్లించబడుచున్నది.కొవ్వూరు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో 30,569 మండి పింఛనుదారులకు రూ.13.29 కోట్లు చెల్లించబడుచున్నది. తాళ్ళపూడి మండలములో 7,653 మంది పెన్షన్ దారులు ఉండగా వారికి రూ.3 కోట్ల 30 లక్షల 5 వేలను ఫించను చెల్లించడం జరుగుతోందని తెలిపారు. మలకపల్లి గ్రామములొ 783 మంది ఫించనుదారులకు రూ.33 లక్షల 12 వేలు ప్రతి నెల ఫించను సొమ్ము అందుకుంటున్నట్లు తెలిపారు.

**సీఎం పర్యటన వివరాలు :**

జూలై ఒకటి మంగళవారం కొవ్వూరు నియోజక వర్గం మలకపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి తాత్కాలిక పర్యటన వివరాలు .. జూలై ఒకటో తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు గుంటూరు జిల్లా ఉండవల్లి నుంచి హెలికాప్టర్ ద్వారా బయలుదేరి తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం కొవ్వూరు మండలం కాపవరం గ్రామానికి ఉదయం 10 30 కు చేరుకుంటారు. ఉదయం 10.30 నుంచి 10.35 వరకు ప్రముఖులు స్వాగతం పలకడం జరుగుతుంది. అక్కడ నుంచి 10.35 కి బయలు దేరి 10.45 కి మలకపల్లి గ్రామానికి చేరుకుంటారు. 10.45 నుంచి 11.05 వరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం లో భాగంగా లబ్ధిదారుల ఇంటి వద్ద పెన్షన్ పంపిణీ చెయ్యడం జరుగుతుంది. అక్కడ నుంచి బయలుదేరి ఉ.11.10 కి గ్రామ సభ వేదిక కు చేరుకుంటారు. ఉ.11.10 నుంచి మ.12.40 వరకు గ్రామ సభలో పాల్గొని లబ్దిదారులతో ముఖాముఖి కార్యక్రమం లో పాల్గొనడం జరుగుతుంది. అక్కడ నుంచి బయలుదేరి మ .12.50 కు కొవ్వూరు మండలం కాపవరం ఏ.ఎమ్.సి. కి చేరు కుంటారు. మ.1.30 నుంచి మ.3.00 గంటల వరకు పార్టీ కార్యకర్తలతో సమావేశం లో పాల్గొంటారు. అనంతరం రోడ్డు మార్గంలో బయలుదేరి సా.3.30 కు రాజమండ్రి ఎయిర్ పోర్టు కు చేరుకుంటారు. సా.3.30 నుంచి సా.3.40 వరకు ముఖ్యమంత్రికి వీడ్కోలు కార్యక్రమం , అనంతరం బెంగుళూరు బయలుదేరి వెళ్లడం జరుగుతుంది .

## పురుషోత్తపట్నం ఎస్సీ పేటలో రెండు నెలలుగా వెలుగని వీధి దీపాలు

**పట్టించుకోని అధికారులు**



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం పురుషోత్తపట్నం గ్రామంలో ఎస్సీ పేటలో సుమారుగా రెండు నెలల నుంచి వీధి దీపాలు అంధకారం నెలకొంది. అసలే వర్షాకాలం కటిక చీకటి, వీధి దీపాలు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. చీకటి పడితే బయటకు రావాలంటేనే ప్రజలు భయపడుతున్నారు. విష సర్పాల బెడద చాలా ఎక్కువగా ఉంది. రెండు నెలల నుంచి వీధి దీపాలు వెలుగకపోయినా పట్టించుకునే నాధుడు లేడని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. సంబంధిత పంచాయితీ అధికారులు తగిన చర్యలు తీసుకుని వీధిలైట్లు వేయాలని ప్రజలు కోరుతున్నారు .

## యువ నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు.



**కాకినాడ రూరల్(కరప ): విశ్వం వాయిస్ న్యూస్.** కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండలం వేళంగి గ్రామానికి చెందిన శెట్టిబలిజ సంఘం జనసేన యువనాయకుడు కంచి తేజ గణేష్ కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ తనయుడు పంతం సందీప్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం సాయంత్రం కొత్తపేట కాలనీలో తమ నివాసం వద్ద కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వాసంశెట్టి సుబ్బారావు , కొప్పుశెట్టి తలుపులయ్య, కంచి సత్తిబాబు, తోలుం గంగరాజు, కంచి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అన్యాక్రాంతమవుతున్న రజక స్థలాన్ని పరిరక్షించి పట్టా మంజూరు చేయాలని ధర్నా



**కాకినాడకలెక్టరేట్: విశ్వం వాయిస్ న్యూస్** జిల్లాలోని యు కొత్తపల్లి మండలం మూలపేట గ్రామంలో దశాబ్దాల కాలం నుంచి రజకులు తరతరాలుగా వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని ఆ స్థలాన్ని పరిరక్షించి రజక స్థలం పేరుతో పట్టాలు మంజూరు చేసి అక్కడ దోబీ ఘాట్ నిర్మించాలని కోరుతూ కాకినాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం కాకినాడ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఈ ధర్నాను ఉద్దేశించి సంఘం జిల్లా అధ్యక్షుడు కోనేటి రాజు, స్థానిక అధ్యక్షుడు పి లింగమహేశ్వరరావు, సిహెచ్ లోవమ్మ, పి నాగేశ్వరరావులు ప్రసంగించారు. మూలపేట గ్రామంలో రజక వృత్తి స్థలాన్ని సర్వే చేయించాలని స్థలం చుట్టూ ఆక్రమణలు నిరోధించటానికి ఫెన్సింగ్ వేయించాలన్నారు. ఆ స్థలానికి మూలపేట గ్రామ రజక వృత్తిదారుల సంఘం పేరును పట్టా ఇప్పించాలని కోరారు. అలాగే ఆ స్థలంలో రజక లేదా బీసీ కార్పొరేషన్ నుండి నిధులను మంజూరు చేసి ఆరు బల్లలతో కూడిన దోబీ ఘాటు నిర్మించాలన్నారు. రజక వృత్తిని ఒక సామాజిక అవసరంగా భావించి తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. లేనిచో రానున్న కాలంలో రజక వృత్తిని చెరువుల స్థలాలను కాపాడకపోతే వృత్తి అంతర్ధానం అయ్యే అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి కలెక్టరేట్లోనికి వెళ్తుండగా ధర్నా చేస్తున్న వారిని చూసి ఆగి రజక నాయకులు చెప్పిన సమస్యలు విని వినతి పత్రం స్వీకరించారు. ఈ సమస్యపై విచారణ జరిపించి తగిన స్థాయిలో సమస్యను పరిష్కరిస్తానని కోనేటి రాజు తదితరులకు బదులిచ్చారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం నాయకులు పి లోవరాజు, పాకలపాటి లక్ష్మి, పాలెపు రమణ, సీత, లక్ష్మీ దుర్గ, దివ్య, నూకరత్నం, అప్పారావు, గని లక్ష్మి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఆర్డీవో కార్యాలయం వద్ద జర్నలిస్ట్ లు నిరసన ధర్నా



**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ :**-రామచంద్రపురం రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం వద్ద సోమవారం ఏపీయూడబ్ల్యూజే రామచంద్రపురం శాఖ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ సంఘాలు నిరసన ధర్నా నిర్వహించి జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలన్నారు.ఈ సందర్భంగా ఈనెల 28వ తేదీన హైదరాబాద్ మహా టీవీ కార్యాలయంపై దాడి చేసిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కఠినంగా శిక్షించాలని, ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా ఉంటూ ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా పనిచేస్తూ ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న జర్నలిస్టులో రక్షణ బాధ్యత ప్రభుత్వాలదేనని అన్నారు.అలానే ప్రజాస్వామ్యంలో వ్యవస్థలపై దాడి చేయడం ప్రజాస్వామ్యం మనుగడకు తీరం నష్టం కలిగిస్తుందని హెచ్చరించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేస్తూ నిరసన చేపట్టారు. అనంతరం రెవెన్యూ డివిజనల్ అధికారిని అఖిల కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు.

ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే కోనసీమ జిల్లా కార్యదర్శి కాటే భీమశంకరం, ఉపాధ్యక్షుడు బోడపాటి వరప్రసాద్,సంయుక్త కార్యదర్శి కుడుపూడి రమేష్, సభ్యులు గంపల పృద్వి రాజు,ఎలక్ట్రానిక్ మీడియా సంఘం అధ్యక్షులు కనక రత్నం, కొప్పిశెట్టి రాము,గుబ్బల రాంబాబు యనమదల శ్రీను,రామచంద్రపురం నియోజవర్గ ప్రెస్ క్లబ్ కార్యదర్శి నరాల రాధాకృష్ణ,రమణ,భాష, శివ మరియు స్థానిక జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అధికారం మాకుంటే సమ్మె రోజులు జీతం ఇస్తా...




**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...** మండపేట మున్సిపల్ ఇంజినీరింగ్ వర్కర్లు దాదాపు 38 రోజులు గా సమ్మె చేస్తున్నారని వారి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కౌన్సిలర్ చుండ్రు సుబ్బారావు చౌదరి అన్నారు. దీనిపై చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి స్పందించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంజినీరింగ్ వర్కర్లు సమ్మె చేస్తున్నారని తను వారికి మద్దతు కూడా తెలిపానని చెప్పారు. కాగా వారి జీతాలు పెంచే అధికారం తనకు ఉంటే ఈ సమ్మె కాలంలో నెల జీతాలు కూడా ఇచ్చేస్తానని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.ఈ అంశం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉందని చెప్పారు. త్వరగా వారి సమ్మె ముగియాలని వారి డిమాండ్ల ప్రభుత్వం తీర్చాలని అన్నారు.

# దివ్యాంగులకు అండగా కూటమి ప్రభుత్వం....

## ఉపకరణాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సత్యానందరావు....

**విశ్వం వాయిస్ న్యూస్ రావులపాలెం** దివ్యాంగులు అన్ని రంగాల్లో ముందడుగు వేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేదోడు అందిస్తున్నాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. రావులపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, అలింకో ద్వారా ఏర్పాటుచేసిన కృత్రిమ ఉపకణాలు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో 436 మంది దివ్యాంగులకు సుమారు రూ 68 లక్షలతో 630 కృత్రిమ ఉపకరణాలను అందజేసినట్లు తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థ ఆలింకో భారత ప్రభుత్వంలోని సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖలోని దివ్యాంగుల సాధికారత సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. కృత్రిమ అవయవాలు ఉపకరణాలు వాటి భాగాల లభ్యత, వినియోగం, సరఫరా పంపిణీని ప్రోత్సహిస్తుం



దన్నారు. ఆర్థోపెడిక్, దృష్టి, వినికిడి లోపం, మేధో వైకల్యం గల వికలాంగుల ఆరోగ్య సంరక్షణ కొరకు పరికరాలు వ్యక్తిగత రక్షణ కిట్లు ఉచితంగా అందిస్తుందన్నారు. వికలాంగుల రక్షణతో పాటు ఆసుపత్రులు, ఇతర సంక్షేమ సంస్థలకు చేయూతనందిస్తుందన్నారు పిల్లలు, మహిళలు, వృద్ధులు వికలాంగులకు తగిన శిక్షణ ఇస్తుందని, గత ఏడాది నవంబర్ లో ఆలింకో సంస్థ వికలాంగులకు వైద్య పరీక్షలు నిర్వహించి దివ్యాంగుల్లో లోపాలను శాస్త్రీయపరంగా గుర్తించి అర్హులైన వారికి కృత్రిమ అవయవాలు పంపిణీకి చర్యలు చేపట్టిందన్నారు. కృత్రిమ అవయవాల పంపిణీకై జిల్లాకు రూ.4 కోట్లు సంస్థ కేటాయించిందని తెలిపారు. ఇందులో కొత్తపేట నియోజకవర్గానికి రూ.68 లక్షలు (రూ.68,21,953) వెచ్చించినట్లు వివరించారు. బ్యాటరీ ఆపరేటర్ మోటార్ సైకిల్లు 101, ట్రై సైకిళ్లు 59, వీల్ చైర్లు 69, నడక కర్రలు 65 తో సహా మొత్తం 630 పరికరాలు ఈ కార్యక్రమంలో 417 దివ్యాంగులకు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీకర్,అనపర్తి నియోజకవర్గ తెదేపా పరిశీలకులు ఆకుల రామకృష్ణ,అయినవిల్లి సత్తిబాబు గౌడ్ నాగులు,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### గోదావరి - శబరి వరదలు 2025 వరద సమీక్ష సమావేశాలు- చింతూరు ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్

**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్:**



అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలంలో 01జులై 2025 న మంగళ వార నాడు %ఎ=% పురం మండల కేంద్రం నందు ఉదయం 10 గంటలకు మరియు కూనవరం మండల కేంద్రంలో మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించడం జరుగుతుంది అని ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ చింతూరు వారు పేర్కొన్నారు. కావున పురం మరియు కూనవరం మండల ప్రజా ప్రతినిధులు,ముంపు మండలాల సర్పంచులు, గ్రామ పెద్దలు, మరియు మీడియా మిత్రులు వారి యొక్క మండల కేంద్రాల్లో గోదావరి వరద సమీక్ష సమావేశాలకు హాజరు కావాల్సిన ప్రాజెక్ట్ అధికారి ఐటిడిఏ చింతూరు వారు చెప్పినారు.

### సొసైటీ అధ్యక్షులు పదవి ఆదివాసులకే ఇవ్వాలి


**– ఆదివాసీ జేఏసీ డిమాండ్.**



**దేవీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏజెన్సీ షెడ్యూల్డ్ ప్రాంతంలో ఉన్న సొసైటీలన్నిటిలోనూ అర్హత కలిగిన ఆదివాసీ రైతులతోనే అధ్యక్షులు పదవి సొసైటీలో నియమకాలు చేపట్టాలని ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లంశేఖర్ ఓప్రకటన లో డిమాండ్ చేశారు.షెడ్యూల్డ్ ప్రాంతంలో నూటికి 90 శాతం భూములు కలిగి పట్టాదారు పాస్ పుస్తకాలు కలిగి ఉన్నారన్నారు.కానీ షెడ్యూల్డ్ ప్రాంత చట్టాలకు విరుద్ధంగా సొసైటీలో ఆదివాసీ రైతులకు డైరెక్టర్ పదవులు మాత్రమే ఇచ్చి సొసైటీ అధ్యక్షులు పదవి మాత్రం ఆదివాసీ యేత్రులకు కేటాయించడం చట్ట విరుద్ధమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి షెడ్యూల్డ్ ప్రాంతంలో ఉన్న సొసైటీ లన్నిటిలోనూ అధ్యక్షులు పదవులన్నీ ఆదివాసి రైతులతోనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

## పోలవరం నిర్వాసితుల సమస్యల పై పోలవరం ఆర్ అండ్ ఆర్ కమిషనర్‌తో చర్చిస్తున్న రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష

**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్:** ఈరోజు కూనవరం మండలం వెంకటాయపాలెం గ్రామస్తులు విజయవాడ కేంద్రంలో ఉన్నటువంటి పోలవరం ఆర్ అండ్ ఆర్ కమిషనర్ రామ్ సుందర్ రెడ్డి వారిని రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి, తెలుగు యువత అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి రంజిత్ ఆధ్వర్యంలో కలవటం జరిగింది. ఆర్ అండ్ ఆర్ కమిషనర్ గారికి దరఖాస్తు ఇస్తూ వెంకటాయపాలెం గ్రామం 2022 సంవత్సరం నోటిఫికేషన్ ఇవ్వటం జరిగింది. దానికి సంబంధించి ఇప్పటివరకు రెండు సర్వేలు పూర్తి చేయడం జరిగింది. సర్వేలు అయినట్లుగా వారికి సర్వే పత్రాలు కూడా ఇవ్వటం జరిగింది కానీ రెండుసార్లు సర్వే పూర్తి చేసుకొని కూడా ఇప్పటివరకు మిగిలినటువంటి సర్వేలను పూర్తి చేయకపోవటానికి గల కారణం ఏమిటి ఈ గ్రామాన్ని కూడా 41.15కాంటూరులో కలిపి ఈ గ్రామానికి కూడా ఆర్ అండ్ ఆర్ మరియు పునరావాస ప్యాకేజీని ఇప్పించాలని పోలవరం కమిషనర్ వారిని అడుగుతూ అదేవిధంగా రానున్నటువంటి రోజులు ముంపు మండలాల్లో గోదావరి వరద ముంపు వలన ప్రజలు వరదల్లో అనేకమైనటువంటి ఇబ్బందులు పడేటటువంటి పరిస్థితి ఉంది.వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని వీలయినంత త్వరగా ఈ సమస్యకు పరిష్కార మార్గాలు చూపించాలని అదేవిధంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముంపు మండల ప్రజలు రాష్ట్ర ప్రయోజనాల కోసం సర్వం కోల్పోతున్నటువంటి నా ముంపు మండల ప్రజల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆర్ అండ్ ఆర్ మరియు పునరావాసకేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ ఆర్ కమిషనర్ వారిని కోరడం జరిగింది. దానికి ఆర్ అండ్ ఆర్ కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ వీలైనంత త్వరగా ఈ యొక్క గ్రామాన్ని పార్టీ 41.15 కాంటూరులో కలుపుతామని మిగిలినటువంటి సర్వేలను కూడా పూర్తి చేస్తామని దీనికి సంబంధించి అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని తెలియజేయడం జరిగింది. మా గ్రామంలో పోలవరం సమస్యతో ఉంది అనే విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు మట్టం భాస్కర్ వారు ఈ సమస్య పరిష్కారం ఎక్కడెక్కడ దొరకదు దీనికి సంబంధించినటువంటి



విజయవాడలో ఉన్నటువంటి పోలవరం ఆర్అండ్ఆర్ కమిషనర్ వారిని కలిస్తేనే సమస్యకు పరిష్కార మార్గం దొరుకుతది అని తెలియజేశారు .సోమవారం నాడు విజయవాడ రావాలని తెలియజేయడం జరిగింది. దానికి మా గ్రామం తరపునుంచి కొంతమంది గ్రామస్తులు విజయవాడ వెళ్లడం జరిగింది.మమ్మల్ని విజయవాడలో ప్రత్యేకంగా ఆర్ అండ్ ఆర్ కమిషనర్ వారి దగ్గరికి తీసుకొని వెళ్లి మా యొక్క సమస్యను ఆర్ అండ్ ఆర్ కమిషనర్ వారికి వివరించి ఈ యొక్క సమస్యకు పరిష్కారం మార్గాన్ని చూపించి మా గ్రామం పై ఇంతటి ప్రత్యేకమైనటువంటి శ్రద్ధ చొరవ చూపించినటువంటి నియోజకవర్గం ఎమ్మెల్యే శిరీష దేవి,తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు మట్టం భాస్కర్ వారికి వెంకటాయపాలెం గ్రామస్తులు ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలు తెలియజేశారు. ముంపు మండలాల ప్రజలు సమస్యలు ఏవైనా ఉన్నట్లయితే వాటిని నా దృష్టికి తీసుకొని వస్తే వీలైనంత త్వరగా వాటికి పరిష్కార మార్గాన్ని చూపిస్తాం అని, సమస్యను పరిష్కార దిశగా తీసుకుపోతామని ముంపు మండలాల ప్రజల సమస్యలు నా సమస్యగా తీసుకొని దాన్ని పరిష్కార మార్గాన్ని వెతుకుతానని తెలియజేసినటువంటి రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి కు ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలు మండలవాసులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి గడేసుల రంజిత్ కుమార్, సోడే రమేష్, మడకం ముత్యం, సోడే వీరయ్య,సయ్యద్ అమీర్ తదితరులు పాల్గొన్నారు

# రాజ్యాధికార సాధనకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఏకం కావాలి

**– దళితప్రజాశక్తి 10వ వార్షికోత్సవ దినోత్సవం సందర్భంగా వివిధ రంగాలలో విశేష సేవలందించిన వారికి ఘన సన్మానాలు**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజ్యాధికార సాధనకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఏకం కావాలని మాజీ సైనిక ఉద్యోగులు, ప్రముఖ రాజకీయ నాయకులు దాసి వెంకట్రావు పేర్కొన్నారు. ఆదివారం రాజమహేంద్రవరం ఆనం కళా కేంద్రం వద్ద గల అంబేద్కర్ భవనంలో దళిత ప్రజాశక్తి 10 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విశిష్ట సేవా రత్న అవార్డుల మహోత్సవం సందర్భంగా దళిత ప్రజాశక్తి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు మురారి రవికుమార్ అధ్యక్షతన దళిత ప్రజాశక్తి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సీనియర్ దళిత నేత అల్లు జయరాజ్ ను ఉపాధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఉభయగోదావరి జిల్లాల కమిటీలను ప్రకటిస్తూ సీనియర్ ఉద్యమ నేతలకు సీనియర్ జర్నలిస్టులకు స్వచ్ఛంద సంస్థల సేవా ప్రతినిధులకు సీనియర్ న్యాయవాదులకు విశ్రాంతి ఉద్యోగులకు ప్రజా సేవకులకు వారి వారి సేవలను గుర్తించి విశిష్ట సేవారత్న అవార్డులను దళిత ఉద్యమనేత దాసి వెంకట్రావు చేతులమీదుగా నగర ప్రముఖుల చేతుల మీదుగా అందించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన దాసి వెంకటరావు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల సమస్యల పరిష్కారానికి దళిత ప్రజాశక్తి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దళిత ప్రజాశక్తి కి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. దళిత ప్రజాశక్తి వ్యవస్థాపక అధ్యక్షులు మురారి రవికుమార్ మాట్లాడుతూ 2015 సంవత్సరాలో దళిత ప్రజాశక్తి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దగా పడిన తాడిత పీడిత ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి, వారికి న్యాయం జరిగే వరకూ నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. అనపర్తి మండలం దోమాడ గ్రామంలో ఎస్సీ ఎస్టీ మైనార్టీలు గత 50 సంవత్సరాల కాలంగా నివాసం ఉంటున్నారని పేర్కొన్నారు. వారి గృహాలను పోలీసులు అధికారులు తొలగించారని అన్నారు. వారికి అండగా ఉండి పోరాటం చేసి అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి సహకారంతో ఒక్కొక్కరికి 3 సెంట్లు భూమి, 4 లక్షల రూపాయలు అందించే వరకు న్యాయపోరాటం చేసినట్లు తెలిపారు. గత 30 సంవత్సరాలు కాలంగా దళిత ఉద్యమాలు చేసి ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు చెందిన ఆ నీకు సమస్యలు పరిష్కారం



చేసినట్లు తెలిపారు. దళిత ప్రజాశక్తి 10వ వార్షికోత్సవ సందర్భంగా నూతన కార్యవర్గం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మైనార్టీ వక్ఫ్ బోర్డు మాజీ డైరెక్టర్ మహమ్మద్ ఆరిఫ్ మాట్లాడుతూ రాజమహేంద్రవరం అంబేద్కర్ భవనంలో దళిత ప్రజాశక్తి పదవ ఆవిర్భావ దినోత్సవం కుల మతాలకు అతీతంగా జరిగిందని తెలిపారు తాడిత పీడిత ప్రజలకు అండగా ఉంటూ ఎస్సీ,ఎస్టి, బీసీ, మైనార్టీ ప్రజల సమస్యల పరిష్కరిస్తూ, నవభారత నిర్మాణానికి కృషి చేస్తున్నారని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఆరే చిన్ని మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న దళిత ప్రజాశక్తి నాయకులకు అభినందనలు తెలిపారు. ఎల్లవేళలా వారి పోరాటానికి సహకరిస్తానని అన్నారు. కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి రాష్ట్ర నాయకులు దాసి వెంకట్రావు , స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజర్ దీయన తాగూర్,మాల బహుజన సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు ధారా సురేష్, మాల మహానాడు రాష్ట్ర నాయకులు నల్ల చిన్నారావ్, ఆర్.పి.ఐ సౌత్ ఇండియా ఆర్గనైజింగ్ సెక్రటరీ పులి ప్రసాద్, బీఎస్పీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జుత్తుక నాగేశ్వరరావు,కోన లాజర్, జై భీమ్రావు పార్టీ జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ వల్లూరి సత్యానందం, మాల మహానాడు రాజమండ్రి అధ్యక్షులు విజ్జన మధు,మాల మహానాడు యువజన విభాగం అధ్యక్షులు అరే రాము, దళిత నాయకుడు,మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గారా త్రినాద్,ఉల్లం నవీన్ కుమార్, గుమ్మడి శివకుమార్, గుడాల ప్రసాద్, రాష్ట్ర నాయకులు పల్లా ప్రకాష్ ,యువజన విభాగం నాయకులు మడికి ప్రసన్న కుమార్ ,స్టేట్ బిసి నాయకులు మార్గాని సుశీల, కూచిపూడి సీతారాం నృత్యం నికేతన్ అధినేత భార్గవి,దళిత ప్రజా వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చోళ రాజు,రాష్ట్ర యువజన విభాగం స్టేట్ కమిటీ సభ్యులు అరే చిన్ని,దళిత ప్రజాశక్తి యువజన విభాగం సోమ బత్తుల సురేంద్ర కుమార్,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉల్లం ధనరాజ్,నగర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

**దళిత ప్రజాశక్తి నూతన కార్యవర్గం సభ్యులు:**

మడికి లోవరాజు,మడికి ప్రసన్న కుమారి,వెంపటాపు వాసు, దెయ్యాల ప్రేమ కుమార్, దెయ్యాల అజయ్ కుమార్,రాజాల రాజు, చింతల కన్నబాబు,మరపర్లా ప్రకాష్, మరపల్లు హేమంత్ కుమార్,ఉల్లం ధనరాజ్, సొమబత్తుల సురేంద్ర నూతన కార్యవర్గం సభ్యులను మురారి రవికుమార్,అల్లు జయరాజ్ ప్రకటించి వీరిని సభకు పరిచయం చేశారు.

### జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం



**అమలాపురం, జిల్లా ప్రతినిధి, విశ్వం వాయిస్ న్యూస్** జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల యొక్క వ్రాతపూర్వక అర్జీలను జిల్లా ఎస్పీ స్వయంగా స్వీకరించి వారితో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వెంటనే సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి చట్టపరిధిలో విచారించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్ ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలి అని, "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించి, భాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని, ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని ఎస్పి అధికారులను ఆదేశించారు. కుటుంబ కలహాలు, భూ వివాదాలు, ఇతర సమస్యలపై 32 మంది ఫిర్యాదీదారులు వారి సమస్యలను జిల్లా ఎస్పీ కి విన్నవించుకున్నారు.

### క్రైస్తవులందరూ ఐకమత్యంగా ఉండాలని పీటర్ పుట్ట పిలుపు

**క్రైస్తవ సంక్షేమ పథకాలు ఉపయోగించుకోవాలి**



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న క్రైస్తవ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని, క్రైస్తవులు ఐకమత్యంగా ఉండాలని ఎఫ్.ఎఫ్.సి.ఐ జాతీయ నాయకులు పీటర్ పుట్ట అన్నారు. సోమవారం అంబాజీపేట మండలం పుల్లేటికు గ్రామంలోని క్రీస్తు మహిమ అగ్ని పరిచర్యలు ప్రార్థన మందిరంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎఫ్ ఎఫ్ సి ఐ జిల్లా కార్యదర్శి పాస్టర్ పరంజ్యోతి అధ్యక్షతన జరిగింది. ఎఫ్ ఎఫ్ సి ఐ జిల్లా సమావేశానికి ముఖ్యఅతిథిగా జాతీయ అధ్యక్షులు పాస్టర్ పీటర్ పుట్ట పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి క్రైస్తవుడు భక్తి, ఐక్యత, ప్రస్తుత పరిస్థితులలో క్రైస్తవులు తీసుకోవలసిన జాగ్రత్తలపై సమావేశం జరిగింది. దేశవ్యాప్తంగా క్రైస్తవులపై జరుగుతున్న దాడుల మధ్య, మన విశ్వాసాన్ని కోల్పోకుండా, సమాజానికి సాక్షిగా నిలవాల్సిన అవసరం ఎంతో ఉందని పీటర్ పుట్ట పేర్కొన్నారు. క్రైస్తవులు పై జరుగుతున్న దాడులను ప్రతి ఒక్కరూ సమర్థవంతంగా ఎదుర్కొనాలని పాస్టర్ ను ఉద్దేశించి మాట్లాడారు . ప్రతికూల పరిస్థితుల మధ్య ఐకమత్యం కలిగి ఉండటం ద్వారా మాత్రమే దేవుని మహిమ గొప్ప సాక్ష్యంగా నిలబడగలమని పీటర్ పుట్ట అన్నారు. జిల్లా స్థాయి నాయకులు, ఎఫ్ ఎఫ్ సి ఐ జిల్లా అధ్యక్షులు పాస్టర్ జై సువర్ణ రాజు , పాస్టర్ మేడిశెట్టి ఇజ్రాయిల్ , పాస్టర్ బి హొసన్న , లీగల్ అడ్వైజర్ పి .ఆనంద్ ప్రసాద్ , పాస్టర్ మధు , పాస్టర్ ఎజ్రా, పాస్టర్ జాన్సన్ , పాస్టర్లు, పాస్టర్ షాలేమ్ రాజ్ , ఎఫ్ ఎఫ్ సి ఎస్ స్త్రీల విభాగం సిస్టర్ శార , ఎఫ్ ఎఫ్ సి ఐ నాయకులు, ఎఫ్ ఎఫ్ సి ఐ మండలాల ప్రతినిధులు , పాల్గొన్నారు.

### ప్రజలకు చేసిన సేవలే చిరకాల గుర్తింపునిస్తాయి:

**తాసిల్దార్ నరసింహారావు**

**వీఆర్వో మాచిరాజు వరప్రసాద్ ఉల్లిస్ కు ఘన సన్మానం......**



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్:** అల్లవరం మండలం పలు గ్రామాలలో గ్రామ రెవెన్యూ అధికారిగా మాచిరాజు వరప్రసాద్ ఉల్లిస్ సుమారు 20 సంవత్సరాలనుండి ప్రజలకు సేవలు అందించి పదవి విరమణ సందర్భంగా మండల తహసీల్దార్ వి.వి ఎల్ నరసింహారావు, వీఆర్వోల సంఘం అధ్యక్షులు ఉందుర్తి చిట్టిబాబు ఆధ్వర్యంలో సత్కారం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ నరసింహారావు మాట్లాడుతూ ప్రజలకు ఉల్లిస్ చేసిన సేవలే ప్రజలలో మంచి గుర్తింపు ఇచ్చిందన్నారు. ఉల్లిస్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి ఒత్తిడికి గురికాకుండా తమకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నెరవేర్చి ఉన్నత అధికారుల మన్నలను పొందాలని ఆకాంక్షించారు. పూలమాలలు వేసి పుష్ప గుచ్చాలను అంధించి దుస్సాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ ఉల్లిస్ ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఉత్తమ అవార్డు గ్రహీత అల్లవరం మండల తాసిల్దార్ వి వి ఎల్ నరసింహారావుకు పుష్ప గుచ్చాలని అందించి, పూలమాలలు వేసి, వీఆర్వో అసోసియేషన్ సంఘ సభ్యులు ఘనంగా సత్కరించారు.

ఈ కార్యాక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అడబాల సుబ్రహ్మణ్యం, ఆర్. ఐ కె. మన్యం, చింతా రత్నరాజు, సవరపు శ్రీనివాస్, గుత్తుల లిలంబా, బొంతు సతీష్ కుమార్, మెట్ల బాబ్జి, దాసరి రాజన్, ఆర్. వెంకటరెడ్డి, జి. నాగేంద్ర కుమార్, కాసు, డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల అచ్చియ్యానాయుడు, సిహెచ్ నాయకర్, బంగారయ్య, వీఆర్వో అసోసియేషన్ సభ్యులు, డీలర్ల అసోసియేషన్ల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com